తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
7- జనవరి
2026
సంపుటి 100
సంచిక 59
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna



## ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్

**- వారాంతంలో బడ్జెట్ కొత్తేమీ కాదన్న అధికారులు**

**- తుది నిర్ణయం కేబినెట్ కమిటీ చేతుల్లో**

న్యూఢిల్లీ, జనవరి 6 తరంగాలు:
కంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై దేశవ్యాప్తంగా ఆసక్తికర చర్చ సాగుతోంది. 2017 నుంచి ప్రతి ఏడాది ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సంప్రదాయంగా వస్తున్నప్పటికీ, 2026లో ఫిబ్రవరి 1 ఆదివారం రావడంతో బడ్జెట్ తేదీ మారుతుందా? లేక అదే రోజున ప్రవేశపెడతారా? అన్న అంశంపై

వివరాలు2లో..

## సోనియాగాంధీకి అస్వస్థత

**తీవ్రమైన దగ్గుతో సర్ గంగా రామ్ హాస్పిటల్‌లో అడ్మిట్**

**ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు వెల్లడి**

**ఢిల్లీ కాలుష్యం ప్రభావమే కారణమన్న అంచనా**

న్యూఢిల్లీ, జనవరి 6 తరంగాలు:
కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ మరోసారి ఆసుపత్రిలో చేరారు. తీవ్రమైన దగ్గుతో ఆమె ఢిల్లీలోని సర్ గంగా రామ్ హాస్పిటల్ లో సోమవారం సాయంత్రం అడ్మిట్ అయినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా

వివరాలు2లో..



## ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులకు అండగా నిలుస్తాం

- 50 ఎకరాల భూమిని లాక్కోవడం విద్యార్థుల భవిష్యత్తుపై దాడి
- రాహుల్ గాంధీని నిలదీసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే పోరాటం తప్పదన్న హెచ్చరిక

మానూకు చెందిన భూములపై ప్రభుత్వ ప్రయత్నాలపై కేటీఆర్ ఆగ్రహం




## భావితరాల కోసమే..
# భూ బదలాయింపు

**▸▸ పర్యావరణాన్ని బాగుచేయడమే ప్రధాన లక్ష్యం ▸▸ ఓఆర్ఆర్ వెలుపలికి కాలుష్య కారక పరిశ్రమలు ▸▸ పారదర్శకంగానే హిల్ట్ పాలసీ అమలు ▸▸ రాజకీయాలను పక్కన పెట్టి ఆలోచించాలి ▸▸ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

హైదరాబాద్, జనవరి 6 తరంగాలు:
స్వచ్ఛమైన గాలి, వాతావరణాన్ని సృష్టించి భావితరాలకు మంచి భవిష్యత్‌ను అందించే లక్ష్యంతోనే హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్) పాలసీని రూపొందించామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు. పర్యావరణాన్ని బాగుచేయడమే ప్రధాన లక్ష్యంగా పాలసీ అమలు చేస్తున్నామని వెల్లడించారు. టెక్నాలజీలో దూసుకుపోతున్నప్పటికీ ప్రతి జీవికి ప్రాథమిక హక్కులైన గాలిని, నీటిని, ఆహారాన్ని కూడా స్వచ్ఛం గా అందించలేని ఒక అసమర్థ నాగరికతలో ఉన్నామనే చేదు నిజాన్ని మాత్రం మనం గుర్తించడం లేదన్నారుబహుళ వినియోగ మండలాలను మార్చడమే మా లక్ష్యమని తెలిపారు. 60 ఏళ్ల క్రితం 21 పారిశ్రామిక వాడల్లో 9,292 ఎకరాల్లో పారిశ్రామిక భూమి విస్తరించి ఉందన్నా రు. అందులో స్వతంత్ర పారిశ్రామిక భూములు పోను, 50 శాతం ప్లాటెడ్ భూములున్నాయని పేర్కొన్నారు. 'హిల్ట పాలసీ విషయంలో మా ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తోందని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేదన్నారఈ పాలసీ కింద కన్వర్ట్ చేసే భూములు ప్రభుత్వానికి చెందినవి కావని, ఆ భూములు పరిశ్రమల యజమానులవేనని, ఆ ల్యాండ్స్‌పై హెూల్ అండ్ సోల్ రైట్స్ వారివే కాగా, ఈ విషయంలో పనిగట్టుకుని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ పాలసీ కింద భూముల కన్వర్షన్ 'స్వచ్ఛందం' మాత్రమేనని, తప్పనిసరి కాదన్నా రు. ప్రభుత్వం ఎవర్నీ బలవంతపెట్టదని, ఎవరిపై ఒత్తిడి తీసుకురాదని స్పష్టం చేశారపైగా ఇది కాలపరిమితితో కూడుకున్న పాలసీ అని, తమ భూములను కన్వర్షన్ చేసుకో వాలనుకునే పరిశ్రమల యజ మానులు 6 నెలల్లోపు 'టీజీ పోర్టల్ ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకోవాల్సి ఉంటుందన్నారు. నిపుణులతో చర్చించిన తర్వాతే..

వివరాలు2లో..





## సామాజిక తెలంగాణ కోసం
# కలిసి నడుద్దాం

**- బంజారాహిల్స్‌లో జాగృతి కార్యాలయంలో భారీ సమీకరణ**

**- తెలంగాణ జాగృతికి ఉద్యమకారులు, ఉద్యోగులు, విద్యార్థుల సంపూర్ణ మద్దతు**

**- ప్రజాఉకుల సంఘాలు, కార్మిక సంఘాల సంఘీభావం**

హైదరాబాద్, జనవరి 6 తరంగాలు:
సామాజిక తెలంగాణ సాధన కోసం అందరం కలిసి నడుద్దామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం పనిచేసే కొత్త రాజకీయ శక్తి అవసరమని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ, కుల సంఘాలు, వివిధ యూనివర్సిటీల విద్యార్థి సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారుమంగళవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవితను కలిసి వారు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జాగృతి కార్యకర్తలు, అభిమానులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి కార్మికులు, ఉద్యమకారులు తరలివచ్చి సంఘీభావం తెలిపారఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ కోసం మీ ఆధ్వర్యంలో రాబోయే పార్టీకి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని కవితకు భరోసా ఇచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం, ఉద్యమకారుల గౌరవం కేంద్రంగా రాజకీయాలు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారకవితను కలిసిన వారిలో సింగరేణి కార్మికులు, హెచ్ఎంఎస్ ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, బీసీ సంఘం, అన్ని యూనివర్సిటీల విద్యార్థి సంఘాలు, తొలి మరియు మలి దశ ఉద్యమకారుల జేఏసీలు, తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ, ఉద్యమకారుల జేఏసీ స్టేట్ కమిటీ, తెలంగాణ పొలిటికల్ జేఏసీ, ఆటో యూనియన్ నాయకులు, మహిళా సంఘాలు, కుల సంఘాల బాధ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉన్నారఈ విస్తృత మద్దతు సామాజిక తెలంగాణ సాధనకు బలమైన పునాదిగా మారుతుందని నేతలు పేర్కొనగా, తెలంగాణ జాగృతి ఈ లక్ష్యంతో ప్రజలతో కలిసి ముందుకు సాగుతుందని కవిత స్పష్టం చేశారు

పారిశ్రామిక భూ బదిలీ
## విధానంతో సత్ఫలితాలు

**సర్కార్ ప్రవేశపెట్టిన బిల్లుపై మంత్రి ఉత్తమ్ ధీమా**



2లో..


## విడతల వారీగా సమీకరణ

**సస్పెన్స్ ఇచ్చే కిక్ కోసమే సమిష్టి కృషి**

**పాలనలో వేగం పెంచాలి: సీఎం చంద్రబాబు**

**14వ ఎస్ఐపీబీ సమావేశంలో కీలక దిశానిర్దేశం**

**బ్రాండ్ ఏపీ పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి**



2లో..

# ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్

మొదటి పేజీ తరువాయి

సందిగ్ధత నెలకొంది. కొన్ని వర్గాలు బడ్జెట్‌ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి.అయితే వారాంతంలో బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి కాదని అధికారులు గుర్తు చేస్తున్నారు. 2025లో శనివారం రోజున బడ్జెట్ ప్రవేశపెట్టగా, అంతకుముందు దివంగత ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2015 ఫిబ్రవరి 28 (శనివారం), 2016 ఫిబ్రవరి 28 (ఆదివారం) తేదీల్లో బడ్జెట్‌ను సమర్పించారు. పార్లమెంటరీ సంప్రదాయాల ప్రకారం అవసరమైతే ఆదివారం కూడా బడ్జెట్ ప్రవేశపెట్టే వెసులుబాటు ఉందని అధికారులు చెబుతున్నారు.ఈ అంశంపై సరైన సమయంలో పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. సంప్రదాయం, పరిపాలనా సౌలభ్యం రెండింటినీ సమన్వయం చేస్తూ నిర్ణయం ఉంటుందని ఆయన తెలిపారు.2017కు ముందు కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరి పనిదినాన ప్రవేశపెట్టేవారని, దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్యమై కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన తర్వాత కూడా ఖర్చుల కోసం 'ఓట్ ఆన్ అకౌంట్ల అవసరం వచ్చేదని అధికారులు గుర్తు చేస్తున్నారు. ఈ జాప్యాన్ని నివారించేందుకే 2017లో అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. ఈ నేపథ్యంలో 2026 బడ్జెట్ తేదీపై ప్రభుత్వం త్వరలోనే స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది

# సోనియాగాంధీకి అస్వస్థత

మొదటి పేజీ తరువాయి

వెల్లడించింది. ఆమె ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని, ఛాతీ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందుతున్నట్లు సమాచారం. వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారని వర్గాలు తెలిపాయి. ఢిల్లీ నగరంలో ఇటీవల తీవ్రంగా పెరిగిన వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఆరోగ్య సమస్య తలెత్తినట్లు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా కాలుష్య ప్రభావంతో దగ్గు తీవ్రత పెరిగినట్లు వైద్యులు భావిస్తున్నారని సమాచారం. సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కాంగ్రెస్ పార్టీ నేతలు, శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షస్తున్నారు. అవసరమైనంతకాలం వైద్యుల పర్యవేక్షణలో ఆమెను ఉంచే అవకాశం ఉందని వర్గాలు పేర్కొన్నాయి.

### ఉర్దూ యూనివర్సిటీ

# విద్యార్థులకు అండగా నిలుస్తాం

హైదరాబాద్, జనవరి 6 (తరంగాలు ప్రతినిధి):

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిని లాక్కోవడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అకడమిక్ బ్లాక్‌లు, హాస్టళ్లు, భవిష్యత్ కోర్సుల కోసం కేటాయించిన భూమిని కబళించడం అంటే వేలాది మంది విద్యార్థుల ఆశయాలను దెబ్బతీయడమేనని ఆయన విమర్శించారుఈ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణలో మీ ప్రభుత్వం చేస్తున్న చర్యలపై మీకు అవగాహన ఉందా అని ప్రశ్నిస్తూ, విద్యా సంస్థలుఉమైనారిటీల పక్షన నిలబడతామన్న కాంగ్రెస్ విధానం ఇదేనా అంటూ మండిపడ్డారుగతంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పచ్చని అడవిని బుల్డోజర్లతో కూల్చివేసిన ఘటనను గుర్తు చేసిన కేటీఆర్, ఆ అవమానకర పరిణామాల నుంచి పాఠాలు నేర్చుకోకుండా ఇప్పుడు ఉర్దూ యూనివర్సిటీని లక్ష్యంగా చేసుకోవడం దారుణమన్నారు. విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం వాటిని నాశనం చేసే దిశగా వ్యవహరిస్తోందని ఆరోపించారఈ అన్యాయంపై బీఆర్ఎస్ మౌనంగా ఉండబోదని, ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులకు అండగా నిలుస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే ప్రజల మధ్య క్షేత్రస్థాయిలోనూ, న్యాయస్థానాల్లోనూ రాజీలేని పోరాటం చేస్తామని హెచ్చరించారు. విద్య అనేది రాజకీయ అంశం కాదని, దేశ భవిష్యత్తేనని ఆయన పునరుద్ఘాటించారు

### పారిశ్రామిక భూ బదిలీ

# విధానంతో సత్ఫలితాలు

హైదరాబాద్, **జనవరి 6 తరంగాలు:**

తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనున్న పారిశ్రామిక భూ బదిలీ విధానం సత్ఫలితాలు ఇవ్వబోతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుపై ఆయన ప్రసంగిస్తూ.. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానం గేమ్ చేంజర్ కాబో తుందని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ ఈ బిల్లుపై స్పష్టమైన వైఖరి ప్రదర్శించాలని డిమాండ్ చేశారులీజు హక్కులు ఉన్న భూములకు కొత్త చట్టం వర్తించదని, పూర్తిస్థాయిలో యాజమాన్య హక్కులు కలిగిన భూములకు మాత్రమే వర్తిస్తుందని ఆయన తేల్చిచెప్పారు. రాష్ట్రప్రభుత్వం రూ.5.09 లక్షల ఎకరాలను దారి మళ్లించేందుకే ఈ విధానం అమలు చేస్తున్నారనే ప్రతిపక్షల విమర్శలపై ఆయన మండిపడ్డారు. దశాబ్దాలుగా పేరుకుపోయిన పరిశ్రమ భూములు ఇప్పుడు ప్రజలకు నివాసయోగ్యంగా లేకుండా ఉన్నాయని, అలాంటి దుర్భర పరిస్థితులను సరిదిద్దేందుకే ప్రభు త్వం కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చిందని తెలిపారు.హైదరాబాద్‌తో తనకు అవి భాజ్యమైన అనుబంధం ఉందని, ఒకప్పుడు నగర శివారులో వ్యవసాయ భూములు కుడా ఉండేవని గుర్తుచేసుకున్నారు. కాలుష్యం కారణంగా ఇప్పుడు జలాలు రంగుమారాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి పరిశ్రమలను తరలించే ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డారు. అందుకు పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నాన్నారు.

# భావితరాల కోసమే..భూ బదలాయింపు

మొదటి పేజీ తరువాయి

క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకున్న తర్వాతే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ ఈ 'హిల్ట పాలసీని రూపొందించిందని, నిబంధనల మేరకు అందరిని సంప్రందించిన తర్వాతే కన్వర్షన్ ఫీజును నిర్ణయించామని తెలిపారుకాలుష్య కారక పరిశ్రమలను తరలించిన తర్వాత అక్కడ ఏదో చేస్తారంటూ మాపై కొందరు పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని, ఎవరెన్ని విమర్శలు చేసినా మేం వెనక్కి తగ్గబోమని, ప్రజలకు మంచి చేయడం ఆపబోమని తేల్చి చెప్పారు. ఆ స్థలాలను వీలైనంత మేరకు ప్రజలకు ఉపయోగడప డేలా అభివృద్ధి చేసి అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. చాలా పారిశ్రామిక ప్రాంతాల్లో ఖాయిలా పడ్డ పరిశ్రమలు, మూతపడిన పరిశ్రమల వల్ల ఆ స్థలాలు నిరుపయోగంగా ఉన్నా యని, అలా వృథగా మారిన స్థలాలను పునర్వియోగంలోకి తేవడమే లక్ష్యమని తెలిపారుకొన్ని పరిశ్రమలు ఇంకా కాలం చెల్లిన టెక్నాలజీనే వినియోగించడంతో పరిసరాల్లో కాలుష్యం పెరుగుతోందని, ఈ సమస్యను పరిష్కరించాలనే సంకల్పంతోనే ఈ పాలసీని రూపొందిం చామని పేర్కొన్నారు. మంగళవారం హిల్ట్ పాలసీపై అసెంబ్లీలో నిర్వహించిన స్వల్పకాలిక చర్చ లో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారుహైదరాబాద్ కూడా ఢిల్లీ మారడం ఖాయం.నగరంలోని చాలా ఇండస్ట్రియల్ ఏరియాల్లోని భూగర్భ జలాల్లో ప్రమాదకరమైన 'హెవీ మెటల్ల స్థాయిలు ఉండాల్సిన దాని కంటే 1,000 శాతం ఎక్కువగా ఉన్నాయని, పారిశ్రామిక రసాయన వ్యర్థాలే ఈ దుస్థితికి కారణమని, దీనివల్ల రాబోయే తరాల్లో 'జెనెటిక్ మ్యుటేషన్ల వచ్చే ప్రమాదముందని ఇప్పటికే పలు సైంటిఫిక్ స్టడీస్ తేల్చాయని వివరించారు. ఇప్పటికీ మనం మేల్కోకపోతే ఈరోజు కాకపోయినా ఏదో ఒక రోజు 'హైదరాబాద్ల కూడా ఢిల్లీలా మారడం ఖాయమని తెలిపారుదానికి ఎంతో దూరం లేదని ఇటీవల జరుగుతున్న పరిణామాలను చూస్తే స్పష్టమవుతోందన్నారు. అప్పుడు ప్రతి ఇల్లూ ఒక ఆసుపత్రి అవుతుందని, పిల్లలకు బొమ్మలు, బుక్స్ కొనిపించినట్లుగానే నెబ్యులైజర్లు, ఇన్‌హేలర్లు కూడా తప్పనిసరిగా కొనివ్వాల్సి వస్తోందన్నారు. అందుకే హిల్ట్ పాలసీపై రాజకీయాలను పక్కన పెట్టి ఆలోచించాలని సూచించారు. లండన్‌లో తీసుకున్న క్లీన్ ఎయిర్ యాక్ట్ వంటి కఠిన నిర్ణయం వల్లే ఒకప్పుడు మురికిగా, విషతుల్యంగా ఉన్న థేమ్స్ నది నేడు అత్యంత స్వచ్ఛంగా మారిందన్నారపునరుజ్జీవింపజేసి, భావితరాలకు ఓ జీవనదిగా అందించాలన్నదే మా తాపత్రయమని స్పష్టం చేశారు. చైనాలో చేపట్టిన బ్లూ స్కై ప్రొటెక్షన్ ప్లాన్‌తో ఐదేళ్లలోనే అక్కడి మెగా సిటీస్‌లో 30 శాతం నుంచి 40 శాతం వరకు కాలుష్యం తగ్గిందన్నారు. మన రేపటి భాగ్యనగరం కోసం రాజకీయాలను పక్కనపెట్టి అందరం ఏకమై కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించలేమా అని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు.శస్త్ర చికిత్సే హిల్ట్ పాలçఒక పరిశ్రమ యజమాని కొన్ని_మికల్ బేస్డ్ ప్రొడక్ట్స్ తయారుచేస్తూ రూ. కోట్లు ప్రాఫిట్ సంపాదిస్తున్నారని, కానీ అదే ఫ్యాక్టరీ వదిలే విష వాయువుల వల్ల చుట్టుపక్కల ఉన్న సామాన్యులు శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ వంటి రోగాలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పారిశ్రామికవేత్తలు చేసే వ్యాపారాలకు ప్రభుత్వ మద్దతు ఉంటుందని, కానీ వారు ప్రజల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలన్నదే మా ప్రభుత్వ పాలసీ అని స్పష్టం చేశారు.పారిశ్రామికవేత్తలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలను ఓఆర్ఆర్ అవతల కల్పిస్తామని, మీ సమస్యలను పరిష్కరించేందుకు, సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. నేడు హైదరాబాద్ ఒక 'ఎకోలాజికల్ ఇంబాలెన్స్లో ఉందని, దానిని సరిదిద్దే శస్త్రచికిత్సే హిల్ట్ పాలసీ అని తెలిపారకాలుష్యం చేసేవాడే దాని శుద్ధికి ఖర్చు భరించాలని, కానీ నగరంలో ఉన్న పరిశ్రమలు చేస్తున్న కాలుష్యానికి ప్రజలు తమ ఆరోగ్యంతో మూల్యం చెల్లిస్తున్నారని, ఈ అసమతుల్యతను తొలగించడమే హిల్ట్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కానీ దీనిపై అవగాహన లేకుండానే కొందరు కావాలని పనిగట్టుకుని 'పాలసీ' బయటకు రాక ముందే మాపై విమర్శలు చేయడం మొదలు పెట్టారని, ఇప్పటికీ అడ్డగోలుగా మాట్లాడుతూనే ఉన్నారు. బాధ్యత లేకుండా దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్, బీజేపీ మధ్య రహస్య స్నేహం.బీఆర్ఎస్ నాయకులైతే ప్రభుత్వం భూములను తక్కువ ధరకే మేం అమ్మేస్తున్నామంటూ మాపై బురద చల్లడం ప్రారంభించారని, ఈ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే బీజేపీ నాయకులు కూడా నడిస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయంలో కూడా ఈ రకమైన పాలసీ చేశారని, అప్పుడు బీజేపీ నాయకులు ఎందుకు ఆరోపణలు చేయలేదని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్, బీజేపీకి ఉన్న రహస్య స్నేహం ఏమిటని నిలదీశారులీజ్ ల్యాండ్స్ (ప్రభుత్వానికి పూర్తిస్థాయి హక్కులు కలిగిన భూములు.. లీజ్ వ్యవధి 99 ఏళ్లు మాత్రమే)పై ప్రైవేట్ వ్యక్తులకు ఫ్రీ హోల్ రైట్స్‌ను కల్పించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 29- జీవో 19ను తీసుకొచ్చిందని, ప్రభుత్వ భూములపై ప్రైవేట్ వ్యక్తులకు హక్కులను కల్పించేందుకు తీసుకొచ్చిన ఈ జీవో వెనుక మతలబు ఏంటని, దీనిపై బీఆర్ఎస్ నాయకులు ఎందుకు మాట్లడటం లేదని మండిపడ్డారుఅంతకు ముందే 'గ్రిడ్ల పాలసీ పేరిట ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తలకు ధారాదత్తం చేసేందుకు అప్పటి ప్రభుత్వం ప్రయత్నించిందని, మరి ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్న బీజేపీ నాయకులు అప్పుడు ఎక్కడికెళ్లారు..? ఎందుకు మాట్లాడలేదని, మీ రెండు పార్టీల మధ్య ఉన్న దోస్తానా ఏంటని ప్రశ్నించారు. 'హిల్ట పాలసీపై ఏదో చేద్దామనుకుని బీఆర్ఎస్ నాయకులు ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో ఫీల్ విజిట్‌కు వెళ్లి పరిశ్రమల యజమానులు, అసోసియేషన్ నాయకుల స్పందన చూసి అవాక్కయ్యారని, మేం కోరితేనే ప్రభుత్వం ఈ పాలసీని తీసుకొచ్చిందంటూ సమాధానం ఇచ్చిన తర్వాత ఏం చేయాలో వారికి పాలుపోలేదని ఎద్దేవా మంత్రి చేశారుఓ చారిత్రాత్మక మార్పు..అభివృద్ధి కోరుకోవడంలో తప్పు లేదని, కానీ అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసం గురించి మనం ఒక్క నిమిషమైనా ఆలోచిస్తున్నామా అని మంత్రి ప్రశ్నించారు. మన పూర్వీకులు మనకు అందించిన స్వచ్ఛమైన పర్యావరణాన్ని బాధ్యతగా రేపటి తరానికి అంస్తున్నామా అని ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరముందన్నారు. మనం వారసత్వంగా ఇచ్చిన సంపద వారి ప్రాణాలను కాపాడదని, పీల్చే గాలి కలుషితమైతే, వారు తాగే నీరు విషతుల్యమైతే మన బిడ్డలకు మనమే 'బంగారు గిన్నె'లో 'విషం' ఇచ్చి తాగమన్నట్టు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారమనం ఈ భూమికి కేవలం ధర్మకర్తలం మాత్రమేనని, మన ఫ్యూచర్ జనరేషన్స్‌కు 'క్లీన్ ఎన్విరాన్ మెంట్లను అందించడమనేది అత్యవసరమన్నారు. మనం ఇలాగే పర్యావరణాన్ని విధ్వంసం చేసుకుంటూ పోతే... రేపు మన పిల్లలు ఒక 'ఎకోలాజికల్ డెసర్ట్లలో బతకాల్సిన దుస్థితి ఏర్పడుతుందనేది మనం తప్పకుండా అంగీకరించాల్సిన చేదు నిజమని తెలిపారు. చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే ఒక్క అడుగుతోనే మొదలయ్యాయని, ఎవరో ఒకరు.. ఏదో ఒక చోట.. ఎప్పుడో ఒకప్పుడు.. అభివృద్ధి పేరిట జరుగుతున్న ఈ విధ్వంసాన్ని ఆపడానికి అడుగుముందుకు వేయాలని, అది ఇప్పుడే తెలంగాణలో చేసేది మేమే ఎందుకు కాకూడదని అన్నారఅందుకే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మా ప్రభుత్వం ఆ చారిత్రక బాధ్యతను భుజానైత్తుకుందన, రేపటి తరాల భవిష్యత్తు కోసం, ఈ నేల మనుగడ కోసం మేము 'హిల్ట పాలసీ పేరిట ఓ చారిత్రాత్మక మార్పు వైపు మొదటి అడుగు వేశామన్నారు. అయినా కొందరు కావాలని ఈ పాలసీలో ఏదో మతలబు ఉందంటూ మాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు'భూమి వినియోగం మారుతోంది, పారిశ్రామిక ప్రాంతం కాస్తా నివాస ప్రాంతంగా మారుతోంది' అనే రెవెన్యూ రికార్డుల కోణంలో మాత్రమే చూస్తున్నారని, కానీ ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఒక 'ఆరోగ్యకరమైన పునాది' అని స్పష్టం చేశారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి రేపటి తరాలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు స్వచ్ఛమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పమని వెల్లడించారు.పెను ప్రమాదానికి దారి తీస్తుంది..గతంలో బాలానగర్, సనత్‌నగర్, ఉప్పల్, జీడిమెట్ల, చర్లపల్లి వంటి ప్రాంతాలను కేవలం పరిశ్రమల కోసమే 'ప్రత్యేక జోన్లు'గా కేటాయించారని, అప్పట్లో ఇవి నగరం చివర, జనావాసాలకు కిలోమీటర్ల దూరంలో, నిర్మానుష్యమైన ప్రాంతాల్లో ఉండటంతో పరిశ్రమల వల్ల ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ముప్పు ఉండేది కాదన్నారు. కానీ ఈ 50 ఏళ్లలో హైదరాబాద్ నగరం మనం ఊహించని విధంగా, ప్రపంచపటంలో ఒక మహా నగరంగా విస్తరించిందన్నారుఎక్కడో 'అవుట్ స్కర్ట్లలో ఉన్న ఈ పారిశ్రామిక ప్రాంతాలు, నేడు నగరానికి 'నడిబొడ్డు'గా మారిపోవడంతోపాటు అప్పట్లో పరిశ్రమల కోసం కేటాయించిన చోట నేడు లక్షలాది కుటుంబాలు నివసించే రెసిడెన్షియల్ కాలనీలు వెలిశాయని గుర్తు చేశారు. నాడు ఫ్యాక్టరీకి, మన ఇంటికి మధ్య కిలోమీటర్ల దూరం ఉండేదని, నేడు ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్మెంట్ ఉందన్నారు. ఫ్యాక్టరీ చిమ్నీ నుంచి వచ్చే విషపూరిత పొగ గాలిలో కలిసిపోయే అవకాశం లేకుండా, నేరుగా బెడ్ రూముల్లోకి ప్రవేశిస్తోందని తెలిపారునివాస గృహాలు, పరిశ్రమలు మధ్య 'బఫర్ జోన్ల అంటూ లేకుండా పోయిందని, ఇది కేవలం ప్లానింగ్ లోపం కాదు.. ఒక పెను ప్రమాదానికి బహిరంగ ఆహ్వానం పలకడమేనని స్పష్టం చేశారు. భోపాల్ గ్యాస్ లీకేజీ, విశాఖపట్నం ఎల్జీ పాలిమర్స్ ఘటనలు ప్రమాదాలకు సజీవ సాక్ష్యలని ఉదాహరించారు. జపాన్‌లో పారిశ్రామిక వ్యర్థాలు నీటిలో కలవడం వల్ల ఒక తరం మొత్తం నరాల వ్యాధులతో అంగవైకల్యానికి గురైందని, హైదరాబాద్ పారిశ్రామిక బెల్ట్‌లోని భూగర్భ జలాల పరిస్థితి దానికి తీసిపోని విధంగా ఉందన్నారు.బొల్లారం ఐడీఏపై అనుమానాలొద్దు !: మంత్రి దుద్దిబొల్లారం ఐడీఏపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, బొల్లారం ఐడీఏ కూడా జీవో ప్రకారం ప్రభుత్వ ఇండస్ట్రియల్ ఎస్టేట్, ప్రైవేట్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిధిలోకే వస్తుందని తేల్చిచెప్పారు. అర్థరహితమని పేర్కొన్నరు. సబ్ కమిటీ సమావేశ వివరాలను పబ్లిక్ డోమైన్‌లో ఉంచలేమని, పారిశ్రామికవేత్తలు ఇక్కడి నుంచి వెళ్తే నష్టపోతామని వివరించిన నేపథ్యంలోనే ఎస్ఆర్వో ధరలు తీసుకుంటామని వివరించారు. రాష్ట్రానికి రాబడులు, మంచి పేరు రాకూడదని కుట్రపూరితంగా కొందరు కోర్టులో పిల్ వేశారని ఆరోపించారుఈ అంశంపై కోర్టు ఇప్పటికే రాష్ట్రం నుంచి వివరణ కోరిందని గుర్తుచేశారు. తమ ఉద్దేశాన్ని కోర్టుకు తెలియజేస్తామని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక భూములను తిరిగి ఇవ్వాలని న్యాయస్థానాన్ని s తమ ప్రభుత్వం దావోస్ నుంచి మొదటి సంవత్సరంలో రూ.40 వేల కోట్లు, రెండోసంవత్సరంలో రూ.1.70 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు తీసుకువచ్చామని గుర్తుచేశారు.

# విడతల వారీగా సమీకరణ


అమరావతి, జనవరి 6 (తరంగాలు ప్రతినిధి):

"స్పస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుంది. ఆ కిక్ కోసమే మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి. పాలనలో వేగాన్ని పెంచి ప్రజలకు వేగంగా సుపరిపాలన ఫలాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. 2025లో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని 2026లోనూ అదే ఉత్సాహంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) 14వ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరి సమష్టి కృషితోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా దెబ్బతిన్న 'బ్రాండ్ ఏపీ'ని తిరిగి నిలబెట్టగలిగామని స్పష్టం చేశారు. 2025లో రాష్ట్రం కోసం మంత్రులు, అధికారులు అద్భుతంగా పనిచేశారని సీఎం ప్రశంసించారు. టీమ్‌వర్క్ ఫలితంగానే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయెన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం రాష్ట్రంపై పెరిగిన విశ్వాసానికి నిదర్శనమన్నారు. ఈ క్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు.విద్యుత్ రంగంలో ప్రభుత్వం సాధించిన విజయాలను సీఎం ప్రత్యేకంగా వివరించారు. విద్యుత్ ఛార్జీలను 13 పైసలు తగ్గించినట్లు, ప్రజలపై రూ.4,500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.3.70కి తగ్గించడమే లక్ష్యంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కృషి వల్లే రాష్ట్రానికి డేటా సెంటర్లు వస్తున్నాయని, దావోస్ పర్యటన ద్వారా ఏపీ బ్రాండ్‌ను ప్రపంచానికి పరిచయం చేయగలిగామని అన్నారు. గూగుల్ సెంటర్‌ను రాష్ట్రానికి తీసుకురావడంలో నారా లోకేశ్ కీలక పాత్ర పోషించారని అభినందించారు. ఈ 14వ ఎస్ఐపీబీ సమావేశంలో పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాలకు సంబంధించిన పలు పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. గత 13 సమావేశాల్లో రూ.8.55 లక్షల కోట్ల పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపినట్లు అధికారులు గుర్తుచేశారు.

# వైభవంగా ఉర్సు ఉత్సవాలు

## వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం







పర్వతగిరి, జనవరి 06,తరంగాలు: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో మంగళవారం రెండవ రోజు ఉర్సు ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి.ఈ సందర్భంగా భక్తులు దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. కళాకారుల గీతాలపనతో దర్గా పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పాకిర్లు చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం రెండవ రోజు ఉత్సవాలలో భాగంగా వక్ఫ బోర్డు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ గాడిపెల్లి మహేందర్, పర్వతగిరి ఎస్సై ప్రవీణ్, వక్ఫ బోర్డు స్టేట్ అసిస్టెంట్ సెక్రటరీ అమీర్ అహ్మద్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్ లతో కలిసి దర్గాలో ఫాతియా ఇచ్చి, అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు అధికారులు,మత పెద్దలు, వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం

**డీసీహెచ్ఎస్ డాక్టర్ రామ్మూర్తిని కలిసిన యూనియన్ నాయకులు**
**మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహా స్వామితో చర్చలు**
**యూనియన్ నాయకులకు ఘన సత్కారం**
**ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సేవలకు గుర్తింపు**

వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 06,తరంగాలు: వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్‌లో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, వారి యూనియన్ నాయకులు వైద్యాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్‌లో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ రామ్మూర్తిని, అలాగే మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహా స్వామిని కాంట్రాక్ట్





ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ నాయకులు కలిశారు. ఈ సమావేశం ఆసుపత్రి ప్రాంగణంలో జరిగింది.ఈ సందర్భంగా నర్సింగ్ సూపరింటెండెంట్ ఫ్లోరెన్స్ పద్మ పాల్గొని యూనియన్ ప్రతినిధులను ఆత్మీయంగా స్వాగతించారు. ఆసుపత్రిలో సేవలందిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, వారి సేవలను గుర్తిస్తూ యూనియన్ నాయకులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ పరిపాలనా విభాగానికి చెందిన ఏఓ గోవర్ధన్, డీసీహెచ్ఎస్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నదీమ్, శ్రవణ్, నర్సంపేట జూనియర్ అసిస్టెంట్

ఉషారాణి, యూడీసీ శ్రీనివాస్, సురేష్, రికార్డ్ అసిస్టెంట్ దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు. వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది కూడా ఈ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ యూనియన్ తరపున అధ్యక్షులు కొండేటి మధు, గౌరవాధ్యక్షులు కొండేటి భాస్కర్, కార్యదర్శి దడిగల లక్ష్మణ్ పాల్గొని ఉద్యోగుల సంక్షమ అంశాలపై అధికారులతో చర్చించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆసుపత్రి సేవల వ్యవస్థలో అనివార్య భాగమని, వారి సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తుందని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు

## రూ.50 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తహసీల్దార్



**- నాగిరెడ్డిపేట మండల తహసీల్దార్ యార్లగడ్డ శ్రీనివాసరావు అరెస్ట్**
**- వ్యవసాయ భూమి బదిలీ నివేదిక పేరుతో లంచం డిమాండ్**
**- మధ్యవర్తి సహాయంతో లంచం స్వీకరణ**

కామారెడ్డి, జనవరి 6 (తరంగాలు ప్రతినిధి):
కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండల తహసీల్దార్ యార్లగడ్డ శ్రీనివాసరావు లంచం తీసుకుంటూ తెలంగాణ అవినీతినిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. ఫిర్యాదుధారుడి తండ్రి పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని ఫిర్యాదుధారుడి పేరు మీద బదిలీ చేసేందుకు అనుకూలంగా నివేదిక రాసి పంపేందుకు రూ.50 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.ఈ లంచం మొత్తాన్ని ఒక ప్రయివేటు వ్యక్తి అయిన చిన్నూరి అజయ్ ద్వారా స్వీకరిస్తుండగా తెలంగాణ అవినీతినిరోధక శాఖ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ముందస్తు సమాచారంతో పక్కా ప్రణాళిక ప్రకారం వల వేసిన అధికారులు, తహసీల్దార్‌తో పాటు మధ్యవర్తి పాత్రను కూడా బయటపెట్టారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు విధుల్లో పారదర్శకంగా వ్యవహరించాలని, లంచాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసీబీ స్పష్టం చేసింది.ప్రజలకు అవినీతినిరోధక శాఖ మరోసారి విజ్ఞప్తి చేసింది. ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే వెంటనే తెలంగాణ అవినీతినిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేయాలని కోరింది. అలాగే వాట్సాప్ 9440446106, ఫేస్‌బుక్ ఎక్స్ వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని అధికారులు భరోసా ఇచ్చారు

**కోడిపందాలు నిర్వహిస్తే**
## కఠిన చర్యలు తప్పవు

**చైనా మాంజా విక్రయించిన,వినియోగించిన చర్యలు**
**పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 06 తరంగాలు : కోడి పందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని.. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు జరగకుండా తీసు కుంటున్న చర్యలలో భాగంగా గతంలో కోడిపందేలు, పేకాట స్థావరాలు నిర్వహించిన వారిని బైండోవర్ చేయాలని, అదేవిదంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. టాస్క్ ఫోర్స్, నిఘా విభాగాలు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి కోడిపందాలను కట్టడి చేయాలని ఆదేశించారు.చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలుపక్షలతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు

## ప్రశాంతంగా యూరియా పంపిణీ..



పాలేరు ఆర్సీ,06 జనవరి ( తరంగాలు) : .సొసైటీ సబ్ సెంటర్ల ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ ప్రశాంతంగా జరిగినట్లు వ్యవసాయశాఖ అధికారిణి రామడుగు వాణి తెలిపారు. మంగళవారం మండలంలోని లో క్యాతండ, గట్టుసింగారం, జుజ్జులరావుపేట, తురకగూడెం, గైగొళ్లపల్లి, చౌటపల్లి, జీళ్లచెరువు, చేగొమ్మ, జక్కేపల్లి, పెరికసింగారం గ్రామాలలో యూరియా పంపిణీ చేశారు. ఈసందర్భంగా రైతులకు సొసైటీ బాధ్యులు అన్నిరకాల ఏర్పాట్లు చేశారు. టెంట్, కుర్చీలు ఏర్పాటు చేసి ఎలాంటి ఆందోళనకు తావులేకుండా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జుజ్జులరావుపేట గ్రామానికి చెందిన శ్రీరాముల రాము, బానోత్ శ్రీను అనే రైతులు యూరియా పంపిణీలో గ్రామాల వారీగా విభజించి ఒక్కోరోజు ఒక గ్రామానికి యూరియా అందిస్తున్న విధానం బావుందని అధికారులను, గ్రామ సర్పంచ్ ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవిశంకర్, ఆయా గ్రామాల బాధ్యులు, రైతులు పాల్గొన్నారు.

**అందరిని సంతోష పెట్టడమే**
## నిజమైన పండుగ సంబరాలు



హన్మకొండ ప్రతినిధి, జనవరి 06,తరంగాలు : అందరిని సంతోష పెట్టడమే నిజమైన పండుగ సంబరాలు అని అనితా రెడ్డి అన్నారు.అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ మరియు కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు మరియు సంక్రాంతి కైట్స్ ఫెస్టివలు సంబరాలు హన్మకొండ లోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ అడ్మిన్ డి.సి.పి ఎన్ రవి, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తరువాత పిల్లలచే కేక్ కట్ చేయించి ,పతంగులు ఎగురవేయించారు.అనంతరం వారు మాట్లాడుతూ కల్మషం ఎరుగని మానసిక దివ్యాంగుల మధ్య సంక్రాంతి మరియు నూతన సంవత్సర సంబరాల లో పాల్గొనడం సంతోషముగా ఉందని అన్నారు.బాలలకు సంతోషాన్ని అందించడం వారి హక్కులను కాపాడటం అందరి భాధ్యత అని,మానసిక దివ్యాంగుల పిల్లలకు అందరి పిల్లలకు ఉన్న హక్కులు వర్తిస్తాయని అన్నారు.పిల్లలు పతంగులు చూచి చాలా ఆనంద పడ్డారు.పండుగ సంబరాలంటే అందరికి సంతోషాన్ని అందించడమే అన్నారు. దివ్యాంగుల సేవ దైవ సేవ అని అన్నారు. దేశ భవిష్యత్తు అయిన చిన్నారులకు అందమైన బాల్యాన్ని బహుమతి గా అందించాలని అన్నారు. ప్రతి పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా, ఎదగాలని, మానసిక దివ్యాంగుల పిల్లలకి ప్రేమ ఆప్యాయతలు పంచుతూ సమయాన్ని కేటాయించాలని, మానసిక దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ అని డాక్టర్ అనితా రెడ్డి, అడ్మిన్ డి. సి. పి రవి అన్నారు. అనంతరం పిల్లలు డాన్సులు, పాటలతో అలరించారు.అనంతరం పిల్లలకు స్వీట్స్, స్నాక్స్ అందించారు.ఈ కార్యక్రమం లో ఎ. హెచ్. టి. యు,సి.ఐ శ్యామ్ సుందర్, సుచరిత , రాజేందర్ రెడ్డి వసుధ ,హరిత ,భార్గవి తదితరులు పాల్గొన్నారు

## ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి,6 జనవరి, తరంగాలు: జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల పరిధిలో రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు అవసరం ఉంటే సూచనలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారుజిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ పట్టణాల పరిధిలో ముసాయిదా ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే గత డిసెంబర్ 31న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసి, అన్ని మున్సిపాలిటీల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు జరిపారని గుర్తు చేశారు. వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని క్షణ్ణంగా పరిశీలిస్తూ, వాటిని పారదర్శకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇంకనూ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, తుది జాబితాను వెలువరించకముందే గడువు (జనవరి 8) లోగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేయాల్సిన వాటిని తగిన ఆధారాలు పరిశీలించి తప్పనిసరిగా సవరిస్తామని, ఈ విషయంలో రాజకీయ పార్టీలు కూడా సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో డూప్లికేషన్ లేకుండా, ఇతర వార్డుల పరిధిలో ఉన్న ఓటర్లను వారు నివసిస్తున్న వార్డు పరిధిలోని ఓటరు జాబితాలోకి చేర్చడం, కుటుంబ సభ్యులైన ఓటర్లు అందరూ సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముసాయిదా జాబితాలో ఎక్కడైనా మరణించిన వారి ఓట్లు, రెండు చోట్ల నమోదైన ఓట్ల సమాచారం తెలిస్తే, తగిన ఆధారాలతో వివరాలు అందించాలని, వాటిని తప్పనిసరిగా తొలగిస్తామని అన్నారు. అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, వాటిని పరిష్కరించిన మీదట ఈ నెల 10న తుది ఓటరు జాబితాను వెలువరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కగుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజేపీ నుండి హరిశంకర్, ఏఐఎంఐఎం - సయ్యద్ ఫైజుల్లా, వైఎస్సార్ సిపి - రజనీకాంత్, టిడిపి - శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

## హైటెన్షన్ వైర్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు.





కల్వకుర్తి.జనవరి.06. తరంగాలు ప్రతినిధి.
జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డికల్వకుర్తి పట్టణ పరిధిలోని విద్యానగర్ కాలనీలో ఇళ్లపై నున్న హై టెన్షన్ వైర్ల సమస్య గురించి శాసనసభలో ప్రస్తావించిన కల్వకుర్తి ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి కి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి ఎన్నికైన తర్వాత విద్యానగర్ లో ఇళ్లపైనున్న హై టెన్షన్ విద్యుత్ వైర్ల సమస్యను గురించి గతంలో కల్వకుర్తి పర్యటనకు విచ్చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కాలనీవాసుల సమస్యను వివరించి వినతి పత్రం అందించగా త్వరితగతిన సమస్యను పరిష్కరించేలా చూడాలని ఉప ముఖ్యమంత్రి ఇండియా సిమెంట్ చేసి సంబంధిత శాఖ పంపించినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిన్న శాసనసభ జిరో అవర్ లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యానగర్ కాలనీవాసుల సమస్యను గురించి మరొక్కసారి సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. గత 20 సంవత్సరాల క్రితం లేఅవుట్ యజమానులు చేసిన తప్పిదానికి నేటికీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రజలు ప్లాట్లు కొన్న తర్వాత విద్యుత్ హై టెన్షన్ వైర్లు ఏర్పాటు కావడంతో ప్లాట్లు కొనుక్కున్న వినియోగదారుల తీవ్రంగా నష్టపోయారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.20 సంవత్సరాలుగా కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

తరంగాలు
బుధవారం 7-1-2026

# బ్యాంకుల సహకారంతో నేరాల నియంత్రణ.

### ఎస్పీ శబరీష్.

మహబూబాబాద్, ప్రతినిధి, జనవరి. 0 6, తరంగాలు:సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, ఎటిఎం భద్రత, బ్యాంకు సెక్యూరిటీ మరియు కస్టమర్లకు అవగాహన అంశాలపై మహబూబాబాద్ జిల్లా ఎస్పీ బ్యాంకు మేనేజర్లు మరియు బ్యాంకు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఫేక్ కాల్స్, ఫిషింగ్ లింక్స్, క్యూఆర్ కోడ్ మోసాలు, ఆన్‌లైన్ లోన్ మరియు తక్షణ రుణాల (ఇన్‌స్టంట్ లోన్స్) పేరుతో జరుగుతున్న ఆర్థిక మోసాల నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ముఖ్యంగా బ్యాంకు ఉద్యోగులపై నిఘా (సర్వైలెన్స్), సున్నితమైన లావాదేవీల పర్యవేక్షణ మరింత కఠినంగా ఉండాలని తెలిపారు.ఈ సమావేశంలో సైబర్ నేరాలకు సంబంధించి సైబర్ ప్రొఫైల్స్ తయారీ, పునరావృతంగా నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా, బ్యాంకులుఉపోలీస్ శాఖ మధ్య సమన్వయంతో సమాచారం పంచుకోవడం వంటి అంశాలపై






విస్తృతంగా చర్చించారు.అనుమానాస్పద లావాదేవీలు గుర్తించిన వెంటనే సంబంధిత ఖాతాలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని బ్యాంకు అధికారులకు సూచించారు.ఎటిఎం సెంటర్ల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎటిఎం వద్ద సరిపడా లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, సీసీటీవీ మెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా తరచుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అలాగే డోర్ లాకింగ్ సిస్టమ్, ఫైళ్ల భద్రత, బ్యాంకు లోపలి సెక్యూరిటీ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.బ్యాంకుల్లో పనిచేసే సెక్యూరిటీ గార్డులు, సిబ్బందికి భద్రతా విధానాలపై (ఞూాం) స్పష్టమైన అవగాహన కల్పించాలని, విధుల్లో అప్రమత్తత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.బ్యాంకు పని వేళల్లోను, ఆఫీస్ ముగిసిన అనంతరం కూడా సెక్యూరిటీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.కస్టమర్లు తమ ఏటిఎం పిన్, ఓటీపీ, సివివి, బ్యాంకు ఖాతా వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయకూడదని బ్యాంకులు తరచుగా అవగాహన కార్యక్ర మాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.సైబర్ మోసాలకు గురైన బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ లేదా ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆర్థిక భద్రత కోసం పోలీస్ శాఖ మరియు బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని, ఇలాంటి సమీక్ష సమావేశాలు భవిష్యత్తులో కూడా నిరంతరం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ అడ్మిన్ గంద్రతి మోహన్, టౌన్ డిఎస్పీ తిరుపతిరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నరేందర్, రూరల్ సీఐ సరవైయ్య, బయ్యారం సీఐ రవికుమార్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

---

### బీసీల లెక్కలు
## ఎందుకు బయటపెడ్తలేరు?
### ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

హైదరాబాద్,: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో కులాల వారీగా బీసీల లెక్కలు ఎందుకు బయటకు పెట్టడంలేదని, శాసనమండలి సభ్యుడైన తనకు కులగణన రిపోర్టు ఎందుకివ్వరని ఎమ్మె ల్సీ తీన్మార్ మల్లన్న ప్రభుత్వాన్ని నిలదీశారు. తనకు ఆ నివేదికను ఇప్పించాలని శాసనమండలి ఛైర్మన్‌ను కోరారుమంగళవారం శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో స్పెషల్ మెన్షన్స్‌లో భాగంగా కులగణన, జాతీయ విద్యావిధానం, జీఎస్టీపైన ఆయన మాట్లాడారు. సోషల్ ఎకానమీ సర్వేలో గాడిదలు, కుక్కలు, పందుల లెక్కలున్నాయని, వాటి కంటే బీసీల లెక్కలు ఘోరమా? –అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీసీ కులగణన రిపోర్టును ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించారురాష్ట్రంలో జనాభా లెక్కలు చెప్తున్నారు తప్ప, కులాల వారీగా స్పష్టమైన గణాంకాలు బయట పెట్టడం లేదని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం గతంలో కులగణన కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పింది, కానీ ఆ రిపోర్టు ఏమైంది? డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన సూచనలు ఏంటి? అని ప్రశ్నించారు. ఆ రిపోర్టును పబ్లిక్ డొమైన్‌లో పెట్ట కుండా బీరువాలో ఈ ప్రభుత్వం దాచుకుందని, ప్రభుత్వానికి ఇంకా రెండేళ్ల సమయం ఉందని, ఆ బీరువా తాళాలు తీసి డాక్యుమెం ట్లు ఎలా బయటకు తీయాలో మాకు తెలుసుని కీలక వ్యాఖ్యలు చేశారురాష్ట్రంలో విద్యా హక్కు చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదు ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రస్తుత ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షగా మే ము అధికారంలోకి రాగానే చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తాం అని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలన్న నిబంధన అమలు కాకపోవడం వల్ల వేలాది మంది పేద విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 1.60 లక్షల కోట్ల మోసజీఎస్టీని అడ్డం పెట్టుకొని దేశవ్యాప్తంగా వ్యాపారులు ప్రజలను దోచుకుంటున్నారని మల్లన్న ఆందోళన వ్యక్తం చేశారు. రూ.1.60 లక్షల కోట్ల ఫ్రాడ్ జరిగిందని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 55,813 జీఎస్టీ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి విలువ సుమారు రూ.1,60,000 కోట్లకు పైగా ఉందని పేర్కొన్నారు. పెద్ద వ్యాపారులు ఫేక్ బిల్లులు, ఫేక్ కంపెనీలతో కోట్లలో మోసం చేస్తుంటే, టెక్నికల్ లోపాల వల్ల ఇబ్బంది పడే చిన్న వ్యాపారులను కూడా ఒకే కోవలో చూడటం సరికాదన్నారు. చట్టంలో చిన్న, పెద్ద వ్యాపారుల మధ్య తేడా ఉండాలని డిమాండ్ చేశారు

---

# ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హన్మకొండ ప్రతినిధి,: 6 జనవరి, తరంగాలు: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష పై పట్టు



సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఇంగ్లీష్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రాం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆంగ్ల, తెలుగు, హిందీ భాష లో విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు.విద్యార్థులు ఆంగ్ల భాషలో ఆశించిన స్థాయిలో ప్రావీణ్యం చూపకపోవడంతో కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆంగ్ల భాష బోధనను మరింత ప్రభావవంతంగా నిర్వహించాలని, విద్యార్థుల చదువు నైపుణ్యాలను మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులతో ఇంగ్లీషులోనే మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, వంటగదిని కలెక్టర్



పరిశీలించారు. భోజన పదార్థాలను తనిఖీ చేశారు. మెనూను ఖచ్చితంగా పాటించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజు గౌడ్, ఎంఈఓ నెహ్రూ, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

---

# రోడ్డు భద్రత పై విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్

### ముఖ్యఅతిథిగా జిల్లా రోడ్డు రవాణా అధికారి జయపాల్ రెడ్డి

కేసముద్రం,మహబూబాబాద్,ప్రతినిధి,జనవరి.06,తరంగాలు: రాష్ట్ర రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత మీద కొన్ని రకాలైనటువంటి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్డు రవాణా అధికారి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డు మీద ప్రయాణం చేసేటప్పుడు మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయకూడదని పేర్కొన్నారు. అదేవిధంగా సేఫ్టీ డ్రైవింగ్ చేసేటటువంటి విధానాన్ని వివరించడం






జరిగింది. ఈ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత అంశాల మీద క్విజ్ కాంపిటీషన్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజు అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్ అదేవిధంగా ఆర్టిఏ డైరెక్టర్ రావుల మురళి మరియు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బహుమతి పొందిన విజేతలు 10 క్లాస్ భూక్య శ్రీరామ్ ఎండి అలీషా అభబి 9 క్లాస్ వైష్ణవి బోడ రాజేష్ 8 క్లాస్ వినయ్ గనేష్ తదితరులు పాల్గొన్నారు

---

### గ్రామ అభివృద్ధిలో
## సర్పంచుల పాత్ర కీలకం

### నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి.



ఆకల్వకుర్తి. జనవరి 6. తరంగాలు ప్రతినిధి

కాయితి ఆశాదీప్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యకుడిగా ఎన్నికైన సందర్భంగా నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ఆశాదీప్ రెడ్డి ని తన నివాసానికి స్వయంగా ఆహ్వానించారు,ఎంపీ మల్లు రవి ఆహ్వానం మేరకు మంగళవారం రోజు హైదరాబాద్ లోని తన నివాసంలో ఆశాదీప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆశాదీప్ రెడ్డి కి బోకే తో ఘనంగా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి గారు మాట్లాడుతూ ఈ విజయం ఆశాదీప్ రెడ్డి కష్టానికి నిదర్శనమని, రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూఇదేఉత్సాహంతో పార్టీ క్లీన్ స్వీప్ చేయాలనివారుపిలుపునిచ్చారు,ఆశాదీప్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడి పదవి కైవసం చేసుకోవడం నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో కొత్త నూతనోత్తేజాన్ని నింపిందని హర్షంవ్యక్తం చేశారు,నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాత పద్ధతులకు స్వస్తి చెప్పి,కొత్త ప్రణాళికలతో గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి సాయి రెడ్డి,టి.పి.సి.సి కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్,వెల్దండ మండల అధ్యక్షులు మోతీలాల్ నాయక్, అమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట నర్సింహా, వివిధ గ్రామాల నూతన సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

---

# ముమ్మరంగా. సీ సీ రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించిన సర్పంచ్ స్వాతి సుమన్ రెడ్డి

పాలేరు ఆర్సీ,06 జనవరి (తరంగాలు)

తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో మంగళవారం సీసీ రోడ్డు వెడల్పు పనులు చేపట్టారుసీఎస్ఐ చర్చి సమీపంలో, కామల్ల భద్రయ్య ఇంటి నుండి కూరపాటి లక్ష్మయ్య సీసీ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగాయి.గ్రామ సర్పంచ్ స్వాతి సుమన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో పనులను పర్యవేక్షస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామ కార్యదర్శి రోడ్డు పనులపై ప్రత్యేక సేవాభావంతో సమన్వయం చేస్తూ పనులను ముందుండి నడిపించారు.రోడ్డు విస్తరణతో ప్రజలకు సౌకర్యం మెరుగవుతుందని స్థానికులు తెలిపారు.పనుల కోసం భూములు, ఇంటి ముందు భాగాలను స్వచ్ఛందంగా ఇచ్చిన కుటుంబాలను గ్రామస్తులను అభినందించారు."మా బజారుకు ఇది చారిత్రాత్మక రోజు, ఇన్నాళ్ల కల నెరవేరింది" అని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ రోడ్డు పనులకు సర్పంచ్ స్వాతి సుమన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి చూపిన చొరవను ప్రజలు ప్రశంసించారు.పనుల సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా పట్టుదలతో సర్పంచ్



పూర్తి చేసి రోడ్డు విస్తరణ పనులు వేగంగా పూర్తయ్యేలా పంచాయతీ సిబ్బంది సహకారం అందించారు.యువకులు శ్రమదానంలో పాల్గొని జేసీబీ పనులకు సహాయకులుగా నిలిచారు.రోడ్డు నిర్మాణానికి నిధులు, అనుమతులు త్వరగా వచ్చేలా అధికారులు స్పందించారని తెలిపారు.భవిష్యత్‌లో డ్రైనేజీ, వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు.మండలంలోని పలు గ్రామాలకు ఇది ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.వార్డు నంబర్ల వారీగా ప్రజలు హాజరై తమ ఏరియా అభివృద్ధి కోసం ఐక్యతను చాటారు.రోడ్డు వెడల్పు పనులు పూర్తవ్వడంతో బజారు రూపురేఖలు మారుతున్నాయని స్థానికులు తెలిపారుగ్రామాభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగడం సంతోషమని సర్పంచ్ .గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్. ఆధ్వర్యంలో తదుపరి రోడ్డు పనుల ప్రణాళికను కూడా సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు



# సబ్బండ వర్గాల అభివృద్దే లక్ష్యం



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 06 తరంగాలు : జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య అధ్యక్షతన నిర్వహించిన ఎస్ సి సెల్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, విశిష్ట అతిథిగా రాయల నాగేశ్వరరావులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లోని జిల్లా ఎస్ సి సెల్ కమిటీ సభ్యులు,అన్ని మండల ఎస్ సి సెల్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించనైనది.అనంతరం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచిన 70 మంది దళిత సర్పంచ్ లకు జిల్లా ఎస్ సి సెల్ ముఖ్య అతిథులుగా హాజరైన నూతి సత్యనారాయణ గౌడ్, రాయల నాగేశ్వరరావు లతో కలిసి సన్మానించనైనది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత సర్పంచ్ ల గా ఎన్నిక కావడానికి తోడ్పడిన రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహచర మంత్రివర్గ



సభ్యులకు, శాసనసభ,శాసనమండలి సభ్యులకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేసినారు.అదే విధంగా జిల్లాలో ఎస్ సి సర్పంచ్ ల గెలుపుకు కారకులైన నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సర్పంచ్ లుగా ఎన్నికైన అందరూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తద్వారా కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర యస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, రాష్ట్ర కిసాన్ నాయకులు దాసరి దానియేలు, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు,జిల్లా యువజన కాంగ్రెస్,సేవాదళ్ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్ ముళ్ళపూడి సీతారాములు, కొండూరి కిరణ్,యన్ ఎస్ యు ఐ నాయకులు యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నందనం సర్పంచ్ జెట్టబోయిన రాజు




ఐనవోలు, జనవరి 06,తరంగాలు : సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఐనవోలు మండలం నందనం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని సెక్రటరీ తాజుద్దీన్ తో కలిసి నందనం గ్రామ సర్పంచ్ జెట్టబోయిన రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నందనం గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, శిబిరంలో అందిస్తున్న ఉచిత వైద్య పరీక్షలు, సలహాలు, మందులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో 100 పడకల ఆసుపత్రికి వేగంగా అడుగులు

**- భూసేకరణపై ఎమ్మెల్యేకు నివేదిక అందజేసిన రెవెన్యూ అధికారులు**



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 06,తరంగాలు: వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికైన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్‌ను కలిసి భూసేకరణపై చర్చించారుఆసుపత్రికి అవసరమైన స్థలాన్ని ఇప్పటికే గుర్తించామని, దానికి సంబంధించిన పూర్తి నివేదికను ఎమ్మెల్యేకు అందజేశామని తహసీల్దార్ తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఈ ప్రాజెక్టును మంజూరు చేయించారని కృష్ణారెడ్డి పేర్కొన్నారు నివేదిక సిద్ధమైనందున, ప్రభుత్వ అనుమతులు రాగానే వెంటనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు

## పాఠశాలకు మోటరు, పైపులైన్ నిర్మాణం చేపట్టిన దాత

జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 6,(తరంగాలు): మండల కేంద్రమైన జఫర్గడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఇదే గ్రామానికి చెందిన దాత ఎండి కరీం నీటి సరఫరకు సంబంధించిన మోటారు అదేవిధంగా ఒడ్డే గూడెం ఎస్సీ కాలనీలో త్రాగునీటికి సంబంధించిన పైపులై నిర్మాణ పనులు తన సొంత ఖర్చులతో మంగళవారం చేపట్టారు పాఠశాలకు సంబంధించిన మోటారును ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడడం జరిగింది దీంతో తాగునీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతుండడంతో ఈ విషయం తెలుసుకున్న ఎండి కరీం 7500 విలువగల నీటి మోటర్ మరియు ఎస్సీ కాలనీలో తాగునీటి సరఫరా కు సంబంధించిన 20వేల రూపాయలతో నూతనంగా పైపులైన్



నిర్మాణం పనులు చేపట్టడం జరిగింది ఇందుకు గాను దాత ఎండి కరీంను పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుల్లా మోహన్ రావు. మాజీ ఎంపిటిసి

## మాల కులానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి

**మాటలకే కాదు, నిర్ణయాలకు ముందుకు రావాలి”**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రం**



ఖమ్మం,జనవరి 06,తరంగాలు:మాల కులానికి న్యాయం జరిగేలా మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలుఅసెంబ్లీలో గళం మరింత బలంగా వినిపించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రం అన్నారు.తెలంగాణ అసెంబ్లీలో మాల కులానికి జరుగుతున్న అన్యాయాలపై ధైర్యంగా మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు కి ఖమ్మం జిల్లా మాల మహానాడు ధన్యవాదాలు తెలిపింది. రోస్టర్ విధానం వల్ల మాల కులం ఎదుర్కొంటున్న తీవ్ర నష్టం, ఎస్సీ వర్గీకరణ పేరుతో జరుగుతున్న అన్యాయంపై ఇంకా స్పష్టమైన చర్చ జరగాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడటం మంచి ప్రారంభం అని, ఇప్పుడు మిగతా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంఎల్సీలు కూడా అసెంబ్లీలో గళం ఎత్తాలన్నారముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి భట్టి కూడ ఈ విషయాన్ని సభలో ఘాటుగా ప్రస్తావించి, మాల కులానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి” అని స్పష్టం చేశారు.మాల సమాజం హక్కులు కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని, సమస్యపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. న్యాయం లభించకపోతే, జిల్లా నుంచి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రం,జిల్లా నాయకులు భాస్కర్,కాశిమల నాగేశ్వరరావు,దామాల సత్యం,కొప్పుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు సిఎం రేవంత్




ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 06 తరంగాలు : భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి హాజరుకానున్నారు. జనవరి 18న యస్ఆర్ అండ్ బి జిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో సిఎం పాల్గొంటారని ఉత్సవాల ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. హైదరాబాద్ నుంచి రెండు గంటలకు ఖమ్మం చేరుకుంటారని ఖమ్మంలో బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం ఖమ్మం నుంచి మేడారం వెళ్లనున్నట్లు హేమంతరావు తెలిపారు. శతాబ్ది ఉత్సావాల ముగింపు సందర్భంగా జరిగే సభకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని తెలిపారు. సిపిఐ జాతీయ నాయకత్వంతో పాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరుకానున్నారని హేమంతరావు తెలిపారు.జ్యోతి రజిత యాకయ్య వార్డు సభ్యులు ఉల్లి శ్రీలత శివరాజు తాటికాయల రాజేందర్. ఎండి ఏవన్అజీమ్ ఎండి ముజ్జు ఎండి జాకీర్ సల్మాన్ ముజాహిద్ ఆసిఫ్ అజీజ్ సంతోష్ సమీర్ రాజు దస్తగిరి జహీద్ ఫయాజ్ సమీర్ అస్గర్ సాయి శ్రవణ్ ఇజాజ్ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టి.ఎస్.యు.టి.ఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ




రాయపర్తి, జనవరి 06,తరంగాలు :టి.ఎస్.యు.టి.ఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించారు.మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ మరియు స్థానిక ఉన్నత పాఠశాలలో డిసిఇబి సెక్రటరీ గారె కృష్ణమూర్తి టి.ఎస్. యు.టి.ఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా.ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్, మండల అధ్యక్షులు గొడిశాల మల్లేశం, అశోక్, ప్రవీణ్ రెడ్డి, నర్సింహులు, రాధ, సంధ్య, మమత, శ్రీనివాస్, దేవేందర్, శ్రీదేవి, మురళి, నరేష్, శ్రీనివాస్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో మెరుగైన ఫలితాల దిశగా కృషి చేయాలి,

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్, ప్రతినిధి, జనవరి, 0 6,తరంగాలు:పది పరీక్షలకు సుమారు 60 రోజుల సమయం ఉందని, ఈ సమయాన్ని సమర్థమంతంగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుంటే గొప్ప ఫలితాలను సాధించవచ్చని పేర్కొన్నారు.జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యా శాఖ అధికారి రాజేశ్వర్, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ విద్యా శాఖకు సంబంధించి పలు అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కాంప్లెక్స్ హెచ్ఎంల పరిధిలో ఉన్న పాఠశాలల హెచ్ఎంలతో సమీక్షలు నిర్వహించాలని, పదిలో నిదానంగా ఉన్న విద్యార్థులను గుర్తించి, వారి వృద్ధి కొరకు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు విద్యార్థులచే అన్ని సబ్జెక్టులను చదివించి, సాధన చేయించాలని, అలాగే విద్యార్థుల చేతి రాతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా మెరుగైన ఫలితాలను రాబట్టవచ్చని వివరించారు. ప్రతి రోజు విద్యార్థుల ప్రగతిని పరిశీలించాలని, ఫిబ్రవరిలో జరగబోయే ఎఫ్ఎల్ఎస్ పరీక్షలో మూడవ తరగతి విద్యార్థులు మంచి సామర్థ్యాలను చూపాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు, విద్యార్థులను సన్నద్ధం చేయాలని, జిల్లాను



ముందంజలో ఉంచేందుకు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో వారి పురోగతి గురించి చర్చించాలని తెలిపారు.విద్యార్థుల వ్యక్తిగత, మానసిక స్థితిగతులను నిత్యం పరిశీలిస్తూ, వారి తల్లిదండ్రులతో తెలుసుకోవాలని, వారికి వేకప్ ఫోన్ కాల్స్ చేయాలని, ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఇంగ్లీషు సబ్జెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు ఇంగ్లీషు భాష నైపుణ్యతపై మెలకువలు నేర్పాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీజీ మందుల శ్రీరాములు, సైన్స్ అధికారి అప్పారావు, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ పూర్ణచందర్, ఏఎస్సీ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్, రోజ్గార్ ఆజీవికా మిషన్‌పై అవగాహన

రాజేంద్రనగర్, : వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్గర్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ – రామ్ జీ) బిల్లు 2025 పట్ల ప్రెస్ ఇన్ఫరేషన్ బ్యూరో (పీఐబీ) ఆధ్వర్యంలో మంగళవారం రాజేంద్రనగర్ లోని నేషనల్ ో జర్నలిస్టులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐ ఆర్డీపీఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్రకుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నా రు. 2005లో ఏర్పడిన మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 2025 డిసెంబరులో వీబీ రామ్ జీ బిల్లును పార్లమెంటులో ఆమోదించడం జరిగిందని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో దివ్యాంగులు పోటీ చేయాలి

**దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం**

**సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కేమ్మసారం అశోక్**



సిద్ధిపేట, జనవరి 06,తరంగాలు : రానున్న మున్సిపల్ ఎన్నికల్లో దివ్యాంగులు ముందుకు వచ్చి పోటీ చేయాలని దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు కేమ్మసారం అశోక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్క వార్డు నుండి ప్రతి ఒక్క దివ్యాంగుడు కౌన్సిలర్ గా పోటీ చేయాలని తెలపారు. ఈ కౌన్సిలర్ పోటీలోనైనా మన దివ్యంగులను చూసి గవర్నమెంట్ గుర్తించాలని కోరుకుంటూ సిద్ధిపేట జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలలో ప్రతి ఒక్క వార్డు నుండి ఒక దివ్యంగుడు ముందడుగు వేసి కౌన్సిలర్ గా పోటీ చేసి గెలవాలని అన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 06 తరంగాలు : ఖమ్మం జిల్లాలో సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జీపీఎస్) కల నెరవేరింది. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 65 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-ఐవి రెగ్యులర్ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అడిషనల్ కలెక్టర్ (ఎల్ బి) పి.శ్రీజ ఈరోజు తమ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ నాయకులు జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిబంధనల ప్రకారం అర్హత పొందిన ప్రతి ఒక్కరికీ రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు అందేలా చొరవ చూపినందుకు కలెక్టర్ కి, అడిషనల్ కలెక్టర్ కి జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) కి వారు ధన్యవాదాలు తెలిపారు. టీఎన్జీవోస్ అండగా నిలిచినందుకు ధన్యవాదాలుతమ ఉద్యోగ భద్రత కోసం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తూ, ఈ ఉత్తర్వులు వచ్చేలా అండగా నిలిచిన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ టీజీఈ జెఏసి చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు కి కార్యదర్శులు కృతజ్ఞతలు తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శులకు భవిష్యత్తులో ఏ సమస్య వచ్చినా టీఎన్జీవోస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సెంట్రల్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి పి. వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు ఎండి. ఫజల్, ట్రెజరర్ వినోద్,



ఖమ్మం జిల్లా టీఎన్జీవో బాధ్యులు వల్లపు వెంకన్న,ప్రభాకరాచారి,అస్లాం,రుక్మారావు,శంకర్, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. రెగ్యులర్ ఉత్తర్వులు అందుకున్న 65 మంది కార్యదర్శులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ, రెట్టింపు ఉత్సాహంతో గ్రామాల అభివృద్ధికి పాటుపడతామని పేర్కొన్నారు

# కేసీఆర్ హయాంలోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి

**సిద్దిపేటలో నూతన సర్పంచులకు, ఉప సర్పంచులకు ఆత్మీయ సన్మానం**

**ప్రజల నమ్మకంతో గెలిచిన వారే గ్రామాల నాయకులు**

**కాంగ్రెస్ పాలనపై హరీష్ రావు విమర్శలు**





సిద్ధిపేట, జనవరి 6 (తరంగాలు ప్రతినిధి):

సిద్ధిపేట నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. సర్పంచ్ ఎన్నికలు గెలవడం ఎంతో ఛాలెంజ్ అని, ప్రజల నమ్మకం పొందిన వారినే గ్రామ ప్రజలు గెలిపించారని ఆయన పేర్కొన్నారు.నూతన సర్పంచులు, ఉప సర్పంచులకు తన సర్వశక్తులను ఉపయోగించి సహాయ సహకారం అందిస్తానని హరీష్ రావు భరోసా ఇచ్చారు. కేసీఆర్ హయాంలో గ్రామాలను ముత్యంలా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రతి గ్రామానికి ట్రాక్టర్, డంప్ యార్డ్, వైకుంఠధామాలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో గ్రామాలను మురికి కుపాల్లుగా మార్చిందని హరీష్ రావు విమర్శించారు. కేసీఆర్ పాలనలో దేశవ్యాప్తంగా అవార్డులు ప్రకటిస్తే తెలంగాణ పేరు గర్వంగా వినిపించేదని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో అవార్డుల ప్రస్తావనే లేకుండా పోయిందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పేరుకుపోయిన చెత్తను తొలగించే బాధ్యత ఇప్పుడు సర్పంచులపై పడిందని చెప్పారు.గ్రామాలకు గతంలో ప్రతి నెలా నిధులు అందించిన కేసీఆర్ విధానాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా గ్రామాలకు తగిన నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గతంలో అభివృద్ధి కొనసాగించామని హరీష్ రావు తెలిపారు. 2017కు ముందు సిద్ధిపేటలో కేవలం 8 వేల ఎకరాల్లో మాత్రమే వరి సాగు ఉండేదని, నేడు 80 వేల ఎకరాల్లో వరి సాగు జరుగుతోందని పేర్కొన్నారు. సిద్ధిపేటను విద్యాలయాలు, ఆలయాలు, రిజర్వాయర్లకు నిలయంగా మార్చుకున్నామని తెలిపారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు అందరూ కుటుంబంలా కలిసి పనిచేస్తే గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా సాగుతుందని హరీష్ రావు పిలుపునిచ్చారు

## తహసీల్దార్,ఎంపీడీవో, ఎస్ఐ లను కలిసిన బాలునాయక్ తండా సర్పంచ్ భూక్య శ్రీదేవి సమ్మయ్య

రాయపర్తి, 06 జనవరి, తరంగాలు: మండల అధికారులను బాలునాయక్ తండా సర్పంచ్ భూక్య శ్రీదేవి సమ్మయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి తో కలిసి రాయపర్తి






మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్ నాయక్,సబ్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజేందర్ లను వారి కార్యాలయాలలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులతో పాటు బాలునాయక్ తండా సర్పంచ్ భూక్య శ్రీదేవి సమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సన్మానం చేశారు. అనంతరం అధికారులు సర్పంచ్ భూక్య శ్రీదేవి సమ్మయ్య లను సత్కరించి, అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా వీరన్న,భూక్యా సురేష్, యాకుబ్,గుగులోత్ దేవెందర్, సూర్యం,భూక్యా వెంకటేష్,గుగులోత్ రామన్న,భూక్యా జుమ్మిలాల్,తదితరులు పాల్గొన్నారు



## స్కానింగ్ సెంటర్ లపై నిఘా ఉంచాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హన్మకొండ ప్రతినిధి, జనవరి 06,తరంగాలు : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండ ఉండేందుకు స్కానింగ్ సెంటర్ లపై పటిష్ట నిఘా ఉంచటంతో పాటు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో పి సి పి ఎన్ డి టి( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం) జిల్లా మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథరిటీ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో జిల్లాలో ఈ సంవత్సరం జరిగిన జననాలలో లింగ నిష్పత్తి ఎలా ఉంది ,అమ్మాయిల సంఖ్య ఏ మండలాల్లో తక్కువగా ఉందనే అంశాలపై సమీక్షించడం జరిగింది. వెయ్యి మంది బాలురులకు 925 మంది బాలికలు ఉన్నారని తెలుపగా అందుకు కారణాలను విశ్లేషించాలని, వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షమ, పోలీస్ శాఖలు దానికి అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. అలాగే అనుమానిత స్కానింగ్ సెంటర్ లపై పటిష్టమైన నిఘా ఉంచడమే కాకుండా డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని ఆదేశించారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ద్వారా మెడికల్ షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎంటీపీ కిట్ ల అమ్మకానికి సంబంధించిన రికార్డులను, డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లను పరిశీలించాలన్నారు. ముఖ్యంగా ఏఎన్ఎంలు,ఆశా లు, అంగన్వాడి కార్యకర్తలు అప్పటికే ఆడపిల్లను కలిగి ఉన్న గర్భిణీ స్త్రీలను, అలాగే మొదటి త్రైమాసికంలో నమోదు చేసుకున్న గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలన్నారు. రేడియాలజిస్టులకు, గైనకాలజిస్ట్ లకు వర్క్ షాప్ నిర్వహించాలన్నారుఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన మాట్లాడుతూ సురక్షతం కాని పద్ధతిలో గర్భస్రావాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించాలని, అలాగే పోక్సో కేసులలో బాధిత అమ్మాయిలను వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షమ శాఖ ఫాలో అప్ చేయాలన్నారుడిఎంహెచ్వో డాక్టర్ ఎ.అప్పయ్య మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన లేదా చట్ట వ్యతిరేకంగా అబార్షన్లు నిర్వహించినా 6300-030940 నెంబర్ కు తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారుఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఈ.వి.శ్రీనివాసరావు, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, జిల్లా స్త్రీ, శిశు సంక్షమ శాఖ అధికారి జయంతి, మాతా శిశు సంక్షమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా, డాక్టర్ నవీన్,డెమో వి అశోక్ రెడ్డి, ఎస్ వో ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భర్త హత్య

- నిజామాబాద్‌లో సంచలన ట్విస్ట్
- గుండెపోటుగా చిత్రీకరించిన భార్యఉప్రియుడు
- రీ పోస్టుమార్టంతో వెలుగులోకి వచ్చిన నిజాలు



నిజామాబాద్, జనవరి 6 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):

నిజామాబాద్‌లో భర్త హత్య కేసు సంచలన మలుపు తిరిగింది. ఇన్సూరెన్స్ డబ్బుల కోసమే భార్య తన భర్తను హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. మృతుడు పల్లటి రమేష్ పేరిట రూ.2 కోట్లకు పైగా ఇన్సూరెన్స్ పాలసీలు ఉండటమే ఈ నేరానికి కారణమని పోలీసులు వెల్లడించారు. వివరాల ప్రకారం, భార్య సౌమ్యకు ప్రియుడు దిలీప్‌తో వివాహేతర సంబంధం ఉంది. ఈ సంబంధానికి అడ్డు తొలగించుకోవడంతో పాటు ఇన్సూరెన్స్ డబ్బులతో పారిపోవాలనే ఉద్దేశంతో ఇద్దరూ కలిసి పక్కా ప్లాన్ రూపొందించినట్లు దర్యాప్తులో బయటపడింది. భర్తకు నిద్రమాత్రలు ఇచ్చి గొంతు నులిమి హత్య చేసి, గుండెపోటుతో సహజ మరణం జరిగినట్లు చిత్రీకరించినట్లు పోలీసులు తెలిపారు.ప్రారంభంలో కుటుంబ సభ్యులు కూడా ఇది సహజ మరణమేనని భావించారు. అయితే మృతుడి తమ్ముడు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శవానికి రీ పోస్టుమార్టం నిర్వహించారు. ఆ నివేదికలో హత్యకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలు లభించడంతో కేసు కీలక మలుపు తిరిగింది.పోలీసుల లోతైన విచారణలో భార్య సౌమ్య, ప్రియుడు దిలీప్ ఇద్దరూ హత్య చేసినట్లు అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. ఇన్సూరెన్స్ డబ్బుల కోసం చేసిన ఈ హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు

## ఆసియా అథ్లెటిక్స్‌లో స్వర్ణరా జ్యోతి యర్రాజీకి జాతి గర్వం

అమరావతి, జనవరి 6 తరంగాలు:

ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించి భారతదేశానికి గర్వకారణంగా నిలిచిన అథ్లెట్ జ్యోతి యర్రాజీ కు దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఆమె సాధించిన ఈ ఘన విజయం వెనుక సంవత్సరాల పాటు చేసిన కఠోర శ్రమ, క్రమశిక్షణ, త్యాగం దాగి ఉందని క్రీడా వర్గాలు అభిప్రాయప౦డుతున్నాయి.జ్యోతి యర్రాజీ సాధించిన స్వర్ణ పతకం భారత అథ్లెటిక్స్‌కు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని పలువురు నేతలు పేర్కొన్నారు. యువతకు ఆమె స్ఫూర్తిగా నిలుస్తోందని, అంతర్జాతీయ వేదికపై భారత జెండాను ఎగరేసిన ఆమె కృషి చిరస్మరణీయమని కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా జ్యోతి యర్రాజీ క్రీడా ప్రయాణానికి అవసరమైన ఆర్థిక సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అందించిన మద్దతు ఆమె విజయానికి బలంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.

# విపత్తుల నిర్వహణకు హైడ్రా దిక్సూచి

**- ముందస్తు చర్యలతో డిజాస్టర్ల ప్రభావం తగ్గింపు**

**- ఎల్‌బీఎస్ఎన్ఏలో హైడ్రా కమిషనర్ ప్రసంగం**

**- దేశవ్యాప్తంగా ఇలాంటి వ్యవస్థ అవసరమన్న కితాబు**



ముస్సోరీ, 06 జనవరి, తరంగాలు: పట్టణీకరణ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో విపత్తుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) దేశానికే దిక్సూచిగా నిలుస్తోందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ ముస్సోరీలోని లాల్‌బహద్దూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్లో 'మున్సిపల్ గవర్నెన్స్ ఫర్ అడ్మినిస్ట్రేటర్ల పేరిట జరిగిన ఐదు రోజుల మేధోమథనంలో ఆయన ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొని ప్రసంగించారుప్రపంచ జనాభా 823 కోట్లలో భారతదేశ వాటా 145 కోట్లు కాగా, ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో పట్టణ జనాభా వేగంగా పెరుగుతోందన్నారు. 2050 నాటికి దేశంలోని పట్టణ జనాభా 50 కోట్లకు చేరుతుందని అంచనాలు చెబుతున్నాయన్నారు. 1975లో 21 లక్షలుగా ఉన్న హైదరాబాద్ జనాభా ప్రస్తుతం 1.3 కోట్లకు చేరిందని, వృద్ధిరేటు 6.2 రెట్లు పెరిగిందని వివరించారు. ఈ వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని పర్యావరణహిత జీవనానికి మార్గం చూపాలనే లక్ష్యంతో హైడ్రాను ఆవిష్కరించామని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ సాహసోపేత నిర్ణయంగా హైడ్రాను అభివర్ణించిన రంగనాథ్, ముఖ్యమంత్రి ఆలోచనల నుంచి పుట్టిన ఈ వ్యవస్థ విపత్తుల నిర్వహణలో కొత్త కోణాన్ని తెచ్చిందన్నారు. కాలుష్య ప్రభావంతో క్లౌడ్‌బర్స్టులు సాధారణమవుతున్న వేళ, వరదలకు ఆస్కారం ఉన్న అంశాలపై ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరాల్లోని చెరువులు, నాలాలను పునరుద్ధరించి వాటి అనుసంధానాన్ని కాపాడటం ద్వారా హైదరాబాద్‌లో వరద ముప్పును గణనీయంగా తగ్గించామని వివరించారు.పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హైడ్రా విధివిధానాలు, లక్ష్యలు, కార్యాచరణను వివరించగా, కేంద్రఉరాష్ట్ర సీనియర్ ఐఏఎస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్‌డీఎంఏ, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారులు ఆసక్తిగా ప్రశ్నలు సంధించారు. హైడ్రా చర్యలపై ప్రజల స్పందన, భూకబ్జాల తొలగింపులో ఎదురైన ఒత్తిళ్లు, ప్రభుత్వానికి వచ్చిన ఫలితాలపై ఆరా తీశారు.హైడ్రా ఇప్పటివరకు చెరువులు, పార్కులు, రోడ్లు, నాలాలు కలిపి సుమారు 1,313.19 ఎకరాల ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకున్నదని, వాటి విలువ సుమారు రూ.65,650 కోట్లుగా అంచనా ఉందని రంగనాథ్ తెలిపారు. మూసీ నది పరీవాహక ప్రాంతంలో ఆక్రమణల తొలగింపుతో సహజ ప్రవాహ పునరుద్ధరణకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.సదస్సుకు హాజరైన పలువురు కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులు దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన పట్టణాలకు హైడ్రా తరహా వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు. హైడ్రా చర్యలతో ఆస్తి పరిరక్షణపై నమ్మకం పెరిగి పెట్టుబడులు ధైర్యంగా వస్తున్నాయని పేర్కొన్నారు

# మేడారం మహా జాతరకు శాసన మండలిలో ఆహ్వానం

**- డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్, ౧**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్‌కు ఆహ్వాన పత్రిక**

**- సమ్మక్కఉసారక్క జాతర తెలంగాణ సంస్కృతికి ప్రతీక**

**- జాతర విజయానికి ప్రభుత్వ యంత్రాంగం కృషి ప్రశంసనీయం**



హైదరాబాద్, జనవరి 6 తరంగాలు:

ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్కఉసారక్క మహా జాతరకు శాసన మండలిలో ఆహ్వాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్లను మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి ధనసరి అనసూయ మేడారం మహా జాతరకు అధికారికంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, సమ్మక్కఉసారక్క మహా జాతర తెలంగాణ సంస్కృతి, గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ జాతర ద్వారా తెలంగాణ సంప్రదాయాలు, ఆదివాసీ సంస్కృతి మరింత వెలుగులోకి వస్తున్నాయని అన్నారు.మేడారం మహా జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖలు, యంత్రాంగం చేపడుతున్న ఏర్పాట్లను ఆయన ప్రశంసించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ మహా జాతర సందర్భంగా లక్షలాది మంది భక్తులు మేడారాన్ని దర్శించనున్న నేపథ్యంలో, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి జాతరను ఘనంగా నిర్వహించాలని నాయకులు ఆకాంక్షించారు

## జాబ్ క్యాలెండర్ కాదూ జోక్ క్యాలెండర్

విజయవాడ, జనవరి 6 తరంగాలు:

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన హామీలు ఘనంగా ఉన్నాయని, అమలులో మాత్రం ఘరానా మోసం జరుగుతోందని వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ప్రతి సంవత్సరం జనవరి వస్తోందని, క్యాలెండర్ మారుతోందని పేర్కొంటూ, ఫస్ట్ తారీఖున విడుదల చేస్తామని చెప్పిన జాబ్ క్యాలెండర్‌కు మాత్రం దిక్కులేదని మండిపడ్డారు. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు ఆశ చూపి, ఓట్లు దండుకుని, రెండో ఏడాదికీ జాబ్ క్యాలెండర్ ఊసెత్తకపోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మభ్యపెట్టిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం మరింత తీవ్రంగా మోసం చేస్తోందని ఆరోపించారు. 2025 జనవరి 1 నుంచి క్రమం తప్పని జాబ్ క్యాలెండర్ ఉంటుందని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రెండేళ్లలో రెండు జాబ్ క్యాలెండర్లు రావాల్సి ఉండగా, ఇప్పటివరకు ఒక్కటి కూడా లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇదిగో అదిగో అంటూ ఊరించడం తప్ప ఉద్యోగాల భర్తీకి సంబంధించిన స్పష్టమైన షెడ్యూల్ ఎక్కడా కనిపించడం లేదని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వ హామీ జాబ్ క్యాలెండర్ కాదని, జోక్ క్యాలెండర్‌గా మారిందని విమర్శించారు. నిరుద్యోగ బిడ్డలను దగా చేసిన దగా క్యాలెండర్‌గా ఇది మారిందని అన్నారు.

# రాత మారుతుందా



డబ్ల్యూపీఎల్-4 సమీపిస్తోంది. ఇప్పటిదాకా మూడు సీజన్లు జరిగితే.. రెండుసార్లు ముంబయి ఇండియన్స్ (2023, 2025) కప్‌ను ముద్దాడింది. ఒకసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (2024) విజేత అయింది. ఈ మూడుసార్లూ దిల్లీ క్యాపిటల్సే రన్నరప్‌గా నిలిచింది. మరి జనవరి 9న ఆరంభమయ్యే టోర్నీలో కొత్త జట్టుకు కప్ దక్కుతుందా? లేదా మునుపటి విజేతలకే చిక్కుతుందా? ముందుగా దిల్లీ, గుజరాత్ జట్ల గురించి తెలుసుకుందామా!జట్టును మార్చి..జట్టులో స్టార్లకు కొదువ లేదు.




నైపుణ్యమున్న ప్లేయర్లకు లోటు లేదు.. కానీ డబ్ల్యూపీఎల్‌లో గుజరాత్ జెయింట్స్ గత మూడేళ్లలో కప్ కొట్టలేకపోయింది. తొలి రెండు సీజన్లలో లీగ్ దశలోనే వెనుదిరిగిన ఆ జట్టు.. గతేడాది మెరుగైన ప్రదర్శన చేసి ఎలిమినేటర్‌కు అర్హత సాధించగలిగింది. ఈసారి జట్టులో కొత్త ప్లేయర్లు రావడంతో ఉత్సాహంగా ఉన్న గుజరాత్.. మెరుగైన ప్రదర్శన చేయాలనుకుంటోంది. వేలంలో రూ.2 కోట్లు పెట్టి అనుభవజ్ఞురాలు సోఫీ డివైన్‌ను గుజరాత్ చేజిక్కించుకుంది. రూ.45 లక్షలతో దక్కించుకున్న అనుష్క శర్మ ప్రస్తుతం లీగ్‌లోనే ఖరీదైన అన్ క్యాప్డ్ ప్లేయర్.జెమీవ్రైప్టెన్ ఆష్లీ గార్డ్‌నర్, సోఫీ డివైన్, జార్జియా వేర్‌హామ్, కిమ్ గార్త్ లాంటి స్టార్ ఆల్‌రౌండర్ల అండ గుజరాత్‌కు ఉంది. ఈ స్టార్లలో ఎవరిని తుది కూర్పులో చేర్చాలన్నది కూడా ఆ జట్టుకు సవాలే. అనుభవజ్ఞురాలు రేణుక సింగ్‌తో పాటు కాశ్వీ గౌతమ్, టిటాస్ సాధులతో గుజరాత్ పేస్ విభాగం బలంగా ఉంది. రాజేశ్వరి గైక్వాడ్, తనూజ కన్వర్‌లతో స్పిన్ విభాగం పర్వాలేదనిపిస్తోంది. ఒక మ్యాచ్‌లో గెలిచినా.. అదే జోరు తర్వాతి మ్యాచ్‌లో చూపించకపోవడం ఆ జట్టు బలహీనత. ఈసారి తప్పులు దిద్దుకుని మెరుగైన ప్రదర్శన చేయాలని గార్డ్‌నర్ బృందం పట్టుదలగా ఉంది. విదేశీ తారలతో పాటు భారత అమ్మాయిలు రాణించగలిగితే గుజరాత్ గత సీజన్‌కు మించిన ప్రదర్శన చేసే అవకాశం ఉంది.రేణుక సింగఉత్తమ ప్రదర్శన: ప్లేఆఫ్స్ (2025) గుజరాత్ జట్టు... భారత ప్లేయర్లు: యాస్తిక భాటియా, భార్తీ, శివాని సింగ్, కనిక, అనుష్క శర్మ, కాశ్వీ గౌతమ్, రాజేశ్వరి గైక్వాడ్, రేణుక సింగ్, తనూజ కన్వర్, టిటాస్ సాధు, హ్యాపీ కుమారి, ఆయుషి సోని.విదేశీ క్రికెటర్లు: ఆష్లీ గార్డ్‌నర్ (కెప్టెన్), సోఫీ డివైన్, కిమ్ గార్త్, డానీ వ్యాట్, బెత్ మూనీ, జార్జియా వేర్‌హామ్.మరిజేన్ కాంఢిల్లీ.. ఈసారైనా!ఐపీఎల్‌లోనే కాదు డబ్ల్యూపీఎల్‌లోనూ దిల్లీ క్యాపిటల్స్‌కు ఇప్పటిదాకా కప్పు యోగం లేదు. వరుసగా మూడు సీజన్లలోనూ దిల్లీ ఫైనల్‌కు వెళ్లినా.. ఓటమి వైపే నిలిచింది. గత సీజన్ వరకు కెప్టెన్‌గా ఉన్న మెగ్ లానింగ్ యూపీ జట్టుకు వెళ్లిపోవడంతో.. భారత స్టార్ జెమీమా రోడ్రిగ్స్ దిల్లీ పగ్గాలు అందుకుంది. మరి ఆమె జట్టు రాత



మారుస్తుందో లేదో చూడాలి. ఫైనల్స్‌లో అనుభవం ఉన్న లారా వోల్వార్ట్ జట్టులో ఉండడం జెమీమాకు కలిసొచ్చే అంశం. షెఫాలి వర్మ, వోల్వార్ట్, మరిజేన్ కాప్, జెమీమా బ్యాటింగ్‌లో కీలకం కానున్నారు. షెఫాలి-వోల్వార్ట్ ఓపెనింగ్ జోడీపై భారీ అంచనాలే ఉన్నాయి. బౌలింగ్‌లో దిల్లీ ఎక్కువగా పేసర్ కాప్ మీద మీదే ఆధారపడనుంది. నాణ్యమైన దేశీ పేసర్లు లేకపోవడం ఆ జట్టు బలహీనతల్లో ఒకటి. ఇటీవల అంతర్జాతీయ తెరపైకి దూసుకొచ్చిన తెలుగమ్మాయి శ్రీచరణి స్పిన్‌లో కీలకం కానుంది.






# భారత షట్లర్లకు పరీక్ష



కౌలాలంపూర్: భారత షట్లర్లకు పరీక్ష. గత ఏడాది ఆశించిన ఫలితాలు సాధించలేకపోయిన మన ప్లేయర్లు.. కొత్త సీజన్‌కు సిద్ధమయ్యారు. మంగళవారం మలేసియా ఓపెన్ సూపర్ 1000 టోర్నీలో బరిలోకి దిగుతున్నారు. పి.వి.సింధు, లక్ష్యసేన్ ఎలా ఆడతారనేది ఆసక్తికరం. గాయాల కారణంగా గతేడాది అక్టోబర్ నుంచి కోర్టుకు దూరమైన సింధు.. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో సంగ్ యున్ ఓపెన్ నెగ్గిన ఉన్నతి హుడాకు తొలి రౌండ్లో చెన్ యుఫీయ్ (చైనా) రూపంలో కఠిన ప్రత్యర్థి ఎదురు కానుంది. రచనోక్ ఇంటోనన్ (థయ్‌లాండ్)తో మాళవిక బాన్సోద్ పోటీపడనుంది. పురుషుల సింగిల్స్‌లో జియా హెంగ్ (సింగపూర్)తో పోరుతో లక్ష్యసేన్ టోర్నీని మొదలుపెట్టనున్నాడు. లీ జీ జియా (మలేసియా)ను ఆయుష్ శెట్టి ఢీకొంటున్నాడు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జంట తొలి రౌండ్లో లీ హుయ్-యంగ్ (చైనీస్ తైపీ) జోడీతో తలపడనుండగా.. మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రీసా జాలీ ద్వయం కుసుమ-ట్రియాస్ (ఇండోనేసియా) జోడీతో పోటీపడనుంది.

## మరో భారీ రికార్డుకు
# 25 పరుగుల దూరంలో కోహ్లీ

భారత్, న్యూజిలాండ్ మధ్య జనవరి 11 నుంచి మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో భారీ రికార్డును తన ఖాతాలో వేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అతను మరో 25 పరుగులు చేస్తే సచిన్‌ను అధిగమించి అంతర్జాతీయ కలిపి 623 ఇన్నింగ్స్‌ల్లో 27,975 పరుగులు చేశాడు. ఇందులో 84 సెంచరీలు, 145 అర్ధ శతకాలున్నాయి. సచిన్ తెందూల్కర్ ఈ ఫీట్‌ను 644 ఇన్నింగ్స్‌ల్లో అందుకోగా.. శ్రీలంక మాజీ క్రికెటర్ కుమార్ సంగక్కర 666 ఇన్నింగ్స్‌ల్లో సాధించాడు.రోహిత్ మరో 87 రన్స్ చేస్తే..కివీస్‌తో మూడు వన్డేల సిరీస్‌లో రోహిత్ శర్మ (=శీష్ట్రఉ వ్రాష్ఘుతీఝ) కూడా ఆడనున్నాడు. హిట్‌మ్యాన్ మరో 87 పరుగులు చేస్తే లిస్ట్-ఎ క్రికెట్‌లో 14,000 పరుగులు పూర్తి చేసుకున్న ఐదో భారత బ్యాటర్‌గా నిలుస్తాడు. సచిన్ తెందూల్కర్, సౌరభ్ గంగూలీ, రాహుల్ ద్రవిడ్, కోహ్లీ ఇప్పటికే ఈ ఘనతను సాధించారు. రోహిత్ ఇప్పటివరకు లిస్ట్-ఎ క్రికెట్‌లో 352 మ్యాచ్‌లు ఆడి 13,913 పరుగులు చేశాడు. ఇక ప్రస్తుతం అతని ఫామ్ విషయానికొస్తే.. ఇటీవల విజయ్ హజారే ట్రోఫీలో సిక్కింపై 155 పరుగులు చేసి ముంబయి విజయంలో కీలకపాత్ర పోషించాడు. తర్వాత ఉత్తరాఖండ్‌తో మ్యాచ్‌లో డకౌటయ్యాడు.

## సవాళ్లను స్వీకరించేందుకు అతడు సిద్ధం: హర్భజన్ సింగ్




టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ శు భ్‌మన్‌గిల్‌కు మద్దతుగా నిలిచాడు. అలాగే, గిల్‌కు వన్డే జట్టు కెప్టెన్సీ అప్పగించడాన్ని సమర్థించాడు. శుభ్‌మన్ గిల్ సవాళ్లను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాడని హర్భజన్ సింగ్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆశాభావం వ్యక్తం చేశాడు. మెడకు గాయం అనంతరం వన్డే జట్టులోకి గిల్.. జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌తో పునరాగమనం చేయబోతున్నాడు. అలాగే ఇటీవల ప్రకటించిన టీ20 వరల్డ్‌కప్ 2026లో స్థానం కోల్పోయాడు. దీనిపై హర్భజన్ సింగ్ తన అభిప్రాయం వ్యక్తం చేశాడు.'శుభ్‌మన్ గిల్ పునరాగమనంపై నాకేమాత్రం సందేహం లేదు. టీమ్‌ఇండియా కోరుకునే కాంబినేషన్ వల్లే టీ20 ఫార్మాట్‌లో అతడు స్థానం పొందలేకపోయాడు. వన్డే, టెస్ట్ మ్యాచుల్లో అతడి సారథ్యంలో జట్టు బాగా ఆడుతుంది. అలాగే న్యూజిలాండ్‌తో సిరీస్‌ను కూడా టీమ్‌ఇండియా సొంతం చేసుకుంటుంది' అని హర్భజన్ సింగ్ అన్నాడు. అలాగే టీ20 వరల్డ్‌కప్ 2026 కోసం ఎంపిక చేసిన భారత జట్టు కూర్పు బాగుందని హర్భజన్ సింగ్ ప్రశంసించాడు. 'జట్టు కూర్పు బాగుంది. శుభ్‌మన్ జట్టులో లేకపోవడం మాత్రం కాస్త బాధ కలిగించింది. కానీ అతడు త్వరలోనే మరిన్ని అవకాశాలు పొందుతాడు. జట్టులో ఉన్నవాళ్లంతా మ్యాచ్ విన్నర్లే. మనం వరుసగా వరల్డ్‌కప్‌లు గెలుస్తామనే నమ్మకం నాకుంది. ఎందుకంటే మనకు అలాంటి జట్టు ఉంది' అని హర్భజన్ సింగ్ విశ్లేషించాడుభారత జట్టులో స్పిన్ దళమూ బాగుందని అతడు ప్రశంసించాడు.



## ముస్తాఫిజుర్ రెహమాన్‌కు
# పరిహారం అందే అవకాశముందా?

: బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం రాజకీయ అనిశ్చితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆ దేశంలో హిందువులపై వరుస దాడులు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్ (వీబఝటఅఓబతీ ఞష్ట్రఝఅ) ఐపీఎల్‌లో (ఞూ) పాల్గొననుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇటీవల ముగిసిన ఐపీఎల్ మినీవేలంలో కేకేఆర్ అతన్ని రూ.9.20 కోట్లకు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అతన్ని రిలీజ్ చేయమని బీసీసీఐ (దీజజ×).. కోల్‌కతా నైట్ రైడర్స్‌ను (ఖశీశ్రీఙఝ ఖఅఅస్రష్ట్ర =అఎవతీం) ఆదేశించడంతో కేకేఆర్ విడుదల చేసింది. అనంతరం బంగ్లాదేశ్ ప్రభుత్వం.. తమ దేశంలో ఐపీఎల్ ప్రసారాలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే తాము భారత్‌లో జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌లో భద్రతా కారణాల రీత్యా పాల్గొనలేమని, తమ మ్యాచ్ వేదికలను మరో చోటుకు మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్.. ఐసీసీకి (×జజ) విన్నవించింది.అయితే క్రికెట్‌కు సంబంధం లేని కారణం వల్ల రెహమాన్.. ఐపీఎల్‌కు దూరం కావడంతో అతడు పరిహారం పొందే అవకాశం లేదని తెలుస్తోంది. ఐపీఎల్ ఆటగాళ్లు పొందే మొత్తాల మీద బీమా ఉంటుంది. విదేశీ క్రికెటర్లు శిబిరంలో చేరిన తర్వాత లేదా టోర్నమెంట్ సమయంలో గాయపడితే ఫ్రాంఛైజీ పరిహారం చెల్లిస్తుంది. సాధారణంగా 50 శాతం వరకు బీమా నుంచి చెల్లింపులు చేస్తారు.అయితే ముస్తాఫిజుర్ రెహమాన్ ఐపీఎల్‌ను వీడటానికి గాయం, క్రికెట్ సంబంధిత అంశాలు కారణం కాదు. దీంతో కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు అతడికి పరిహారం చెల్లించే అవకాశం లేదని సమాచారం. బీమా సంస్థలు సైతం ఒక్క రూపాయి కూడా ఇవ్వవని తెలుస్తోంది. చట్టపరంగా ముందుకువెళ్లడం ఒక్కటే ముస్తాఫిజుర్ రెహమాన్ ముందున్న మార్గం. అయితే ఐపీఎల్ భారత చట్టపరిధిలోకి వస్తుంది.



## 70 ఏళ్లలోనూ దూకుడు..
## మెగాస్టార్ నెట్ వర్త్ ఎంతంటే?

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి.. ఆయన రేంజే వేరు.. కొన్ని దశాబ్దాలుగా సినీ ఇండస్ట్రీలో స్టస్ ఫుల్ గా రాణిస్తున్నారు. తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. 70 ఏళ్ల వయసులో కూడా వరుస సినిమాల్లో నటిస్తున్నారు. ఇప్పుడు మన శంకర వరప్రసాద్ గారు మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నారు. సంక్రాంతి కానుకగా థియేటర్స్ లో సందడి చేయనున్నారుఅయితే ఈ ఏడాదిలో విశ్వంభరతో కూడా చిరు సందడి చేయనున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో థియేటర్స్ లోకి రానున్న చిరంజీవి నెట్ వర్త్ కోసం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. కొన్నేళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న చిరంజీవి.. హీరోగానే కాకుండా పెట్టుబడులతో పెద్ద ఎత్తున ఆర్జించారని చెప్పాలి. నటుడిగా, బిజినెస్ మ్యాన్ గా, ఇన్వెస్టర్ గా చిరు బిజీ బిజీగా గడుపుతున్నట్లే1978లో తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన చిరంజీవి, 2006లో పెట్టుబడుల రంగంలోకి అడుగు పెట్టారు. హీరో నాగార్జున, బిజినెస్ మ్యాన్ నిమ్మగడ్డ ప్రసాద్ తో కలిసి మా టెలివిజన్ నెట్ వర్క్ లోకి ఎంట్రీ ఇచ్చారు. అప్పట్లో మా టీవీ విలువ సుమారు రూ.110 కోట్లుగా అంచనా వేయగా, 20 శాతం వాటా చిరంజీవికి ఉందటకానీ చిరు ఇన్వెస్టర్ అని ఎవరికీ పెద్దగా తెలియదు.. నాలుగు ఛానళ్లతో మా టీవీ దాదాపు 26 శాతం మార్కెట్ షేర్ ను అందుకుందని వినికిడి.

## వారణాసి.. రిలీజ్ డేట్ ఫిక్స్ అయిందా?



రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన గ్లింప్స్ కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. వారణాసి వరల్డ్ అంటూ వచ్చిన ఆ గ్లింప్స్.. అందరినీ ఆకట్టుకుంది.వారణాసి.. వరల్డ్ వైడ్ గా ఉన్న సినీ ప్రియులు ఎంతగానో వెయిట్ చేస్తున్న మూవీ అది. దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్ లో రూపొందుతున్న ఆ భారీ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం.. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. గ్లోబ్ ట్రాటింగ్ కాన్సెప్ట్ తో అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోందిరీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన గ్లింప్స్ కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. వారణాసి వరల్డ్ అంటూ వచ్చిన ఆ గ్లింప్స్.. అందరినీ ఆకట్టుకుంది. పాన్ ఇండియా రేంజ్ లోనే కాదు.. ఇంటర్నేషనల్ లెవెల్ లో కూడా విశేష స్పందన లభించింది. రాజమౌళి సినిమాల్లో ఉండే భారీ స్థాయి, విజువల్ గ్రాండియర్ గ్లింప్స్ లో స్పష్టంగా కనిపించిందని అంతా అభిప్రాయపడ్డారుఅయితే ఆ గ్లింప్స్ రిలీజ్ చేసిన ఈవెంట్ లో సినిమాను 2027 వేసవిలో రిలీజ్ చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇప్పుడు డేట్ ను కూడా ఫిక్స్ చేశారని తెలుస్తోంది. 2027 ఏప్రిల్ 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించినట్లు సమాచారం. శ్రీరామ నవమి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారట.ఆ విషయంపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అయితే సినిమాలో రుద్రగా మహేష్ బాబుకనిపించనున్నారుశ్రీ రాముడిగా కూడా కొన్ని సీన్స్ లో సందడి చేయనున్నారు. అందుకే శ్రీరామ నవమి కానుకగా మూవీని గ్రాండ్ గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.ఇక వారణాసి సినిమా విషయానికొస్తే.. మహేశ్ బాబు లీడ్ రోల్ లో నటిస్తుండగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కీలక పాత్రలో మందాకినిగా కనిపించనున్నారు. మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ మరో ముఖ్యమైన పాత్ర కుంభగా యాక్ట్ చేస్తున్నారు. సుమారు రూ.1300 కోట్ల భారీ బడ్జెట్ తో సినిమాను తెరకెక్కిస్తున్నట్లు సమాచారంభారతీయ సినీ చరిత్రలోనే అత్యధిక బడ్జెట్ తో రూపొందుతున్న చిత్రాల్లో ఒకటిగా రాజమౌళి కుమారుడు ఎస్ ఎస్ కార్తికేయ కూడా సంగీతాన్ని ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి అందిస్తుండగా, విజయేంద్ర ప్రసాద్ కథ, స్క్రీన్‌ప్లే రాశారుఇంకో విశేషం ఏమిటంటే, సినిమాను పూర్తిగా ఐమ్యాక్స్ ఫార్మాట్ లో చిత్రీకరిస్తున్నారు

## సేతుపతి ఫార్ములా.. హిట్ ఫ్లాప్ నో వర్రీ!



ఇక మరోసారి మిస్కిన్ డైరెక్షన్‌లో 'ట్రైన్' మూవీ చేస్తున్న విజయ్ సేతుపతి టాలీవుడ్ క్రేజీ డైరెక్టర్ పూరి జగన్నాథ్‌తో భారీ పాన్ ఇండియా మూవీ చేసిన విషయం తెలిసిందే.దీఎ: ుబజఝుఎఱ 6 జీుఱ 2026 ఇండస్ట్రీలో హిట్ ఉంటేనే పలకరిస్తారు. మరో సినిమా ఇస్తారు. కానీ విలక్షణ నటుడు విజయ్ సేతుపతి విషయంలో మాత్రం ఇది రివర్స్. హీరోగా సినిమాలు చేస్తూనే మరో పక్క క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గా నటిస్తూ వస్తున్నాడు. సపోర్టింగ్ రోల్స్ కూడా చేస్తూ ప్రతీ ఏడాది 2 నుంచి 3 సినిమాలలో నటిస్తూ బిజీ బిజీగా గడిపేస్తున్నాడు. ఈ ఏడాది సోలో హీరోగా పాన్ ఇండియా మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ ఏడాది నాలుగు క్రేజీ సినిమాలని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాడు.హిట్‌లు, ఫ్లాప్‌లు పక్కన పెడితే క్రేజీ లైనప్ ముఖ్యమని గుర్తు చేస్తున్నాడు. వరుస సినిమాలతో నిరంతరం పని చేసే స్టార్‌గా మార్కెట్‌లో విజయ్ సేతుపతికి మంచి బజ్ ఉంది. ఈ ఏడాది అరవింద్‌స్వామి, అదితీరావు హైదరీతో కలిసి 'గాంధీ టాక్స్'లో నటిస్తున్నాడు. ఈ మూవీ జనవరి 30న రిలీజ్ కాబోతోంది. ఇదొక మూకీ మూవీ. సైలెంట్ బ్లాక్ కామెడీ నేపథ్యంలో ప్రయోగాత్మకంగా దీన్ని రూపొందిస్తున్నారు. ఏ.ఆర్. మిస్కిన్ వివాదాస్పద మూవీ 'పిసాసు 2' రానుంది. ఫైనాన్షియల్ క్రైసిస్, నిర్మాణ సంస్థ చుట్టూ వివాదాలు చుట్టుముట్టడంతో గత కొంత కాలంగా రిలీజ్‌కు నోచుకోని ఈ మూవీ ఇదే ఏడాది ప్రేక్షకులని పలకరించబోతోంది. విజయ్ సేతుపతి చేస్తున్న మరో యాక్షన్ డ్రామా 'అరసన్'. వెట్రిమారన్ డైరెక్టర్. శింబు హీరోగా నటిస్తున్నాడు. 'వడాచెన్నై' యూనివర్స్‌లో భాగంగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో సేతుపతి కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఇది కూడా ఈ ఇయరే రిలీజ్ కానుంది.ఇక మరోసారి మిస్కిన్ డైరెక్షన్‌లో 'ట్రైన్' మూవీ చేస్తున్న విజయ్ సేతుపతి టాలీవుడ్ క్రేజీ డైరెక్టర్ పూరి జగన్నాథ్‌తో భారీ పాన్ ఇండియా మూవీ చేసిన విషయం తెలిసిందే. 'స్లమ్‌డాగ్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్న ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

## సుశాంత్ తో మీనాక్షి పెళ్లి..
## ఐదేళ్ల తర్వాత మీనాక్షి ఏమన్నారంటే?



మీనాక్షి చౌదరి.. 'ఇచ్చట వాహనములు నిలపరాదు' అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈ సొట్టబుగ్గల సుందరి.. తన అందంతోనే కాదు నటనతో కూడా అందరిని ఆకట్టుకుందిదీఎ: ఝుఎష్ట్రబ మీనాక్షి చౌదరి.. 'ఇచ్చట వాహనములు నిలపరాదు' అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈ సొట్టబుగ్గల సుందరి.. తన అందంతోనే కాదు నటనతో కూడా అందరిని ఆకట్టుకుంది. 2024 సంక్రాంతి సందర్భంగా మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమా చేసి సంక్రాంతి విజేతగా నిలిచిన ఈమె.. గత ఏడాది విక్టరీ వెంకటేష్ తో కలిసి సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో మరోసారి సంక్రాంతి విజేతగా నిలిచింది. ఇప్పుడు కూడా మళ్లీ సంక్రాంతి విజేతగా నిలిచి హ్యాట్రిక్ అందుకోవాలని చూస్తోంది ఈ ముద్దుగుమ్మ.అందులో భాగంగానే తాజాగా నవీన్ పోలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు అనే సినిమాలో నటిస్తోంది. సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ప్రమోషన్స్ కార్యక్రమాలు చేపట్టింది మీనాక్షి చౌదరి. అందులో భాగంగానే తన మొదటి సినిమా హీరో సుశాంత్ తో రిలేషన్ లో ఉందని, త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతోంది అంటూ గత ఐదు సంవత్సరాలుగా రూమర్స్ వినిపిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇన్నేళ్ల తర్వాత ఆ రూమర్స్ పై స్పందించి అందరిని ఆశ్చర్యపరిచింది మీనాక్షి చౌదరి.ఇంటర్వ్యూలో భాగంగా.. సుశాంత్ తో మీనాక్షి చౌదరి పెళ్లి అని సోషల్ మీడియాలో రూమర్స్ వినిపించాయి కదా.. దీనిపై మీ అభిప్రాయం ఏంటి? అసలు ఈ విషయంపై మీరు సుశాంత్ తో మాట్లాడారా? అని యాంకర్ ప్రశ్నించగా.. మొదట మీనాక్షి చౌదరి నవ్వేసింది. ఆ తర్వాత ఆమె మాట్లాడుతూ..“ నా మొదటి సినిమా ఇచ్చట వాహనములు నిలపరాదు. ఈ సినిమాలో సుశాంత్ హీరోగా నటించారు. అప్పటి నుంచే నాకు సుశాంత్ తో మంచి ఫ్రెండ్షిప్ ఏర్పడింది. ఇక రూమర్స్ అంటారా సోషల్ మీడియాలో ఇలాంటి రూమర్స్ ఎప్పటికప్పుడు వినిపిస్తూనే ఉంటాయి. వీటిని చూసి చూడనట్టు వదిలేయాలి అంతేకానీ వీటినే పట్టుకొని వేలాడితే భవిష్యత్తులో ముందుకు వెళ్లలేము. ఇదే విషయాన్ని నేను సుశాంత్ వృధా చేసుకోవడం అని చెప్పాడు అంటూ తెలిపింది.అంతేకాదు ఇదే విషయంపై ఆమె ఇంకా మాట్లాడుతూ సినిమా ఇండస్ట్రీలో ఉన్నాక ఇవన్నీ సహజం. అందుకే వీటన్నింటినీ మైండ్ లోకి ఎక్కించుకొని స్ట్రెస్ తీసుకోవాలని అనుకోవట్లేదు అంటూ కూడా క్లారిటీ ఇచ్చింది.

## ప్రతిభకు ఛాన్స్.. దీపిక పదుకొనే ఆన్‌సెట్ ప్రోగ్రామ్



సినీపరిశ్రమలో ఔత్సాహిక ప్రతిభను గుర్తించి వారికి మంచి అవకాశాలను కల్పించాలని భావించే కొందరు ఉన్నారు.వీసినీపరిశ్రమలో ఔత్సాహిక ప్రతిభను గుర్తించి వారికి మంచి అవకాశాలను కల్పించాలని భావించే కొందరు ఉన్నారు. టాలీవుడ్ లో పలు అగ్ర నిర్మాణ సంస్థలు(అగ్ర నిర్మాతలు) ప్రతిభావంతులకు నిరంతరాయంగా అవకాశాలు కల్పిస్తున్నారు. ప్రభాస్ తన యువి క్రియేషన్స్ స్నేహితులతో కలిసి ఎప్పటికప్పుడు వర్క్ షాప్ లు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ప్రతిభావంతులైన రచయితలను గుర్తించి ఇండస్ట్రీకి పరిచయం చేయాలనే తపన అతడిలో ఉంది.ఇప్పుడు తన కల్కి కోస్టార్ ప్రభాస్ లాంటి చాలా మంది స్ఫూర్తితో దీపిక పదుకొనే కూడా ఒక బృహత్తరమైన ప్రయత్నం చేస్తోంది. సినీపరిశ్రమలోని కీలక శాఖలలో అనుభవం పొందేందుకు ఔత్సాహిక ప్రతిభావంతులకు అవకాశం కల్పించాలని దీపిక పదుకొనే భావిస్తోంది. దీనికోసం ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని కూడా రూపొందిస్తోంది.నటి కం నిర్మాత దీపికా పదుకొనే సోమవారం తన పుట్టినరోజును పురస్కరించుకుని తదుపరి తరం సృజనాత్మక ప్రతిభకు సహకారం అందించేందుకు ఒక శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సినిమా టీవీ రంగాలతో పాటు, ప్రకటనల పరిశ్రమలో కెరీర్‌ను కొనసాగించడానికి ఔత్సాహిక సృజనాత్మక కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి మరింత ఉన్నతమైన నైపుణ్యం అందించేందుకు తన క్రియేట్ విత్ మీ ప్లాట్‌ఫామ్ లో 'ది ఆన్‌సెట్ ప్రోగ్రామ్-ను ప్రారంభించినట్లు ప్రకటించింది.తన ఇన్‌స్టాలో ఒక వీడియోను దీపిక షేర్ చేసి ఇలా అన్నారు. “గత సంవత్సరం దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభతో పాటు, దేశం వెలుపల నుండి వచ్చిన వారిలో అద్భుతమైన సృజనాత్మక ప్రతిభను గుర్తించి వారికి నచ్చిన వేదికలపై అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నించాము. ది ఆన్‌సెట్ ప్రోగ్రామ్ ని ప్రకటించడం ఆనందాన్నిచ్చింది. జెన్ జెడ్ సృజనాత్మక ప్రతిభను పరిచయం చేయడానికి నేను వేచి ఉండలేను“ అని దీపిక అన్నారు.

printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TELTEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460.
Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com